ఉదయం

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

విజయవాడ
మంగళవారం
18—11—1975
THE ANDHRAPATRIKA
Regd. H / VJ. No. 49

సంపుటం : 62
సంచిక : 224
పుటలు : 4
వెల : 25 పైసలు

ఉచితం! ఉచితం!!
14" తెరతో ప్రత్యేక ఫ్రీక్వెన్సీ ఫ్రీక్వెన్సీ పోర్టబుల్ టీవీ సెట్ మీ ఇంటికి తీసుకెళ్లండి.
నేడే మా ప్రతినిధుల కలవండి, లేదా మాకు వ్రాయండి.
ప్రతినిధులు కావలెను. వివరములకు వ్రాయండి

దైవ దర్శనం
అసలైన దైవరహస్యాలు తెలుసుకోకుండా రోజూ దైవపూజచేస్తే ఫలితం లేకపోగా మానవరోజున కీడు కలుగుతుంది. దైవాన్నిపొందిన వారెందరో వారి ప్రియశిష్యులకుచెప్పిన అనేక దైవరహస్యాలు, దైవదర్శనపు పుస్తకంలో ఉన్నాయి. ఇవి తెలుసుకొని మీ భక్తిశ్రమలకు తగ్గ ఫలితాలతో మీ బాధల విముక్తి పొందండి. మూర్తిరచన. ధర రూ 10/- పోస్టేజి రూ 2/- దేశసేవ. ఫలూరు-2 ఆంధ్రకు వ్రాస్తే మీకోపుస్తకం వి.పి. పోస్టులో వచ్చును.

దారిద్ర్యనిర్మూలనకు, భద్రతాపూర్వక సమాజ నిర్మాణానికిచేయూత: ప్రజలకు ప్రధానివిజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 17 : దేశంలో దారిద్ర్యాన్ని నిర్మూలించి క్రమబద్ధంగా, భద్రతతో ప్రజలు జీవించగలిగిన మానవ సమాజాన్ని నిర్మాణం చేయడానికి ప్రజలు తమకు సంపూర్ణ సహకారం అందజేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

ఐక్యమత్యంతో ప్రజలు సమైక్య కృషి జరపడంపైనే దేశం సాధించబోయే రాజకీయ స్వాతంత్ర్య పరిరక్షణ ఆధారపడి ఉంటుందని ఆమె హెచ్చరించారు.

"వ్యక్తి స్వాతంత్ర్యంపైన మాకు విశ్వాసం ఉన్నది. కాని, ఆ స్వాతంత్ర్యం దేశ సర్వతోముఖాభివృద్ధికి, సమ్యగా సంఘటితంగా లేనిచో, విచ్ఛిన్నకర్తలు, సమాయిక ప్రజల అభ్యున్నతికి ఆటంకం కలిగిస్తారు", అని ఆమె లాల్‌బహదూర్ స్టేడియంలో ప్రమాదం పైన జరిగిన సభలో మాట్లాడుతూ చెప్పారు.

దేశ సమైక్యాన్ని, ప్రగతిని నష్టాలు చేసే ఏ చర్యనయినా గట్టిగా ఎదుర్కొనవలసి ఉంటుందని క్రమశిక్షణా రాహిత్యాన్ని సహించజాలమని, ఆమె స్పష్టం చేశారు.

గడచిన కొద్ది మాసాలలో ప్రజల

అర్థం లేని ఆందోళనలు, క్రమశిక్షణా రాహిత్యం, విధి నిర్వహణపై అశ్రద్ధ వల్ల దేశం దెబ్బతినిపోతున్నదనే విషయాన్ని బాగా గుర్తించినందుకుఆమెఆనందంవెలిబుచ్చుతూ ఇప్పుడు బజం బజం కలిసి వారు అధికోత్పత్తికై శ్రమపడవలసి ఉన్నదన్నారు. ఈ సమస్యలలోనే, నేరాలు, స్వేచ్ఛారాహిత్యాలు, కష్టజీవులు అయిన తెలుగు ప్రజలు దేశపురోగమనంలో, పేద ధనిక వ్యత్యాసాలు లేని సుఖమైన నిర్మాణంలో యితరులకు మార్గదర్శకం కావాలని శ్రీమతి గాంధి కోరారు.

దాదాపు ముప్పైన్నర గంటలు సేపు ప్రసంగించిన శ్రీమతి గాంధి, మొదట్లో కొన్ని నిముషాలు హిందీలో ప్రసంగించి, తరువాత ఆంగ్లంలోఉపన్యాసాన్ని కొనసాగించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి శ్రీ ఛట్టా శ్రీరామమూర్తి ప్రధాని ఆంగ్ల ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించారు. లక్షమందికి పైగా ప్రజలలో స్టేడియం క్రిక్కిరిసిపోగా, వేలాది ప్రజలు స్టేడియంలోకి ప్రవేశించలేక అయిదవ ప్రసంగాన్ని వినవలసి వచ్చింది.

శ్రీమతి గాంధి ఉపన్యసించడం కోసం స్టేడియంలో ప్రత్యేకంగా ఎత్తయిన వేదిక నిర్మాణం జరిగింది.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రసంగంలో శ్రీమతి గాంధికి ఒక ప్రత్యేక బహుమతి సమర్పిస్తున్నట్లు ప్రకటించారు. ఆమెకు, ఆమె కుటుంబానికి అనీబిసెంట్ శ్రీ సంజయ్ గాంధికి పుష్పమాలలను సమర్పించారు.

అనంతరం ప్రధానికి స్వాగతం చెబుతూ మునిసిపల్, ఆర్. ఎస్. ఎస్. వంటి తీవ్రవాద శక్తులు శ్రీమతి గాంధి నాయకత్వంపైన దెబ్బ కొట్టడం కోసం, దేశాన్ని చిన్నాభిన్నం చేయడంకోసం సన్నద్ధమవుతున్న కుట్రలను కుయుక్తులను ప్రజలు గట్టిగా ఎదుర్కొనాలనిముఖ్యమంత్రి అన్నారు. ఆమె నాయకత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు హృదయపూర్వకమైన అండదండలు ఎప్పుడూ ఉంటాయని ఆయన హామీ యిచ్చారు.

ఆమె పట్టుదల చూపకపోతే, తెలుగు ప్రజలు తనాడు మనశ్శాంతిగా జీవించలేక పోయేవారని పేర్కొంటూ, ఎన్ని వదబడుడుకులు వచ్చినాసరే మనశ్శాంతిగానే తెలుగు ప్రజలు వాటిని ఎదుర్కొనాలని ఆమె ఎప్పుడూ వాదించారని, కేంద్ర అభిప్రాయాలే ఆమె రాష్ట్ర సమస్యల పట్ల ఎంతో శ్రద్ధ కనపరుస్తూ, ఎప్పటికప్పుడు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తున్నారని, ఆ దృష్టితోనే 90 కోట్ల రూపాయల ప్రత్యేక సహాయం కూడా ప్రకటించిన్నారని, ముఖ్యమంత్రి అన్నారు.

ఆర్థికంగా, వ్యావసాయికంగా, పారిశ్రామికంగా రాష్ట్రం సాధించిన అభివృద్ధిని వివరిస్తూ, 20 అంశాల సవరణ విజయవంతంగా అమలుపరచడానికి రాష్ట్రప్రభుత్వం చురుకుగా తీసుకున్న చర్యలన్నీ తీసుకుంటున్నదని ముఖ్యమంత్రి తెలిపారు.

శ్రీమతి గాంధి తమ ప్రసంగాన్ని ప్రారంభిస్తూ దేశ స్వాతంత్ర్య పోరాటంలోను, ఆ తరువాత దేశ పునర్నిర్మాణ కార్యక్రమంలోనూ, తెలుగు ప్రజలు చాలా ప్రముఖమైన పాత్రను నిర్వహిస్తూ వచ్చారని, వారి ధైర్యస్థైర్యాలు, దేశాభిమానం, క్రమశిక్షణలో కూడిన సడలని కష్టించి పనిచేసే గుణం దేశానికి ఎప్పటికీ జవసత్వాలు చేకూర్చినవని అన్నారు. అందువల్లనే వారి పట్ల తమకు ఎప్పుడూ ప్రత్యేకమయిన అభిమానం ఉన్నదని ఆమె చెప్పారు.

ప్రసంగం కొనసాగిస్తూ ఆమె ఇంకా ఇలా చెప్పారు : 'తెలుగు ప్రజలు ఇంత పెద్దసంఖ్యలో వచ్చినాకు చెబుతున్నలంపూర్ణ మైన స్వాగతానికి చాలా కృతజ్ఞురాలను.

"కాంతివాంగా భారతదేశమే గాక చాలా ఇతర దేశాలు కూడా ఆర్థిక, రాజకీయ రంగాలలోను, నాయకత్వ సమస్యలను, అనేక క్లిష్ట సమస్యలు ఎదుర్కొంటున్నాయి. భారత్‌వంటి పేద దేశం అసలే పునరావృతం అవుతున్న పోరుగు దేశాల దాడి, దుర్భిక్షం, వరదలు, మొదలయిన విపత్తులతో కృంగిపోయి ఉండగా, ఈ అంతర్జాతీయ పరిణామాలు ప్రభావం దేశంపై తన భారాన్ని మరింత పెంచింది.

'ఇది గాక విపరీతమయిన ద్రవ్యోల్బణాన్ని, నిరుద్యోగాన్ని, అధిక ధరలను ఎదుర్కొంటూ వస్తున్నాము. ఈ సమస్యలను

(మిగతా 3 వ పేజీలో)



ఢాకాలోని భారత హైకమిషనర్ ఇంటి ఆవరణలో చేతిబాంబు: ఢిల్లీ ఆందోళన

న్యూఢిల్లీ, నవంబరు 17 : గత వారం రంగూన్‌లో ఢాకాలోని భారత హైకమిషనర్ నివాసం ఆవరణలో ఒక చేతి బాంబు పెట్టబడి ఉండగా కనుగొనడం జరిగింది.

నవంబరు 15వ తేదీ మధ్యాహ్నం ఈ బాంబు అక్కడ పెట్టబడి ఉండడాన్ని కనుగొని స్థానిక అధికారులు లోదొట్టులో దీనిని తొలగించడంలో పెద్ద ప్రమాదం తప్పింది.

బంగ్లాదేశ్‌లోని భారత జాతీయుల ప్రాణాలు, ఆస్తుల భద్రత సమస్య ఇంకా ఆందోళనకరంగానే ఉన్నదని విదేశాంగ మంత్రిత్వ శాఖకు చెందిన అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

భారత హైకమిషనర్ నివాసం ఆవరణలో కనుగొనబడిన ఈ బాంబును సానికఅధికారుల తోడ్పాటులో తొలగించినట్లు ఆ ప్రతినిధి తెలిపారు..

సకాలంలో తీసుకున్న చర్య ఫలితంగా ఆకస్మిక ప్రేలుడు జరిగి పెద్ద ప్రమాదం జరిగే అవకాశాన్ని నివారించడం జరిగిందని ఆయన అన్నారు.

అంతకుముందు బారత్ బంగ్లాదేశ్‌లో భారత జాతీయుల ప్రాణాలు, ఆస్తుల భద్రత సమస్య పట్ల ఆందోళన వ్యక్తం చేసింది.

భారత్ తెలిపిన ఈ ఆందోళనపై విదేశీ పత్రికలలో కొన్ని వార్తలు వక్రంగా చిత్రిస్తూ, భారత్ బంగ్లాదేశ్‌లో జోక్యం చేసుకునే యత్నానికి యిది ఒక ప్రాథమిక చర్యగా అభివర్ణించాయి.

బంగ్లాదేశ్‌లో పరిణామాలు కేవలం ఆ దేశంఆంతరంగిక వ్యవహారాలు గానే తాము భావిస్తున్నట్లు భారతప్రభుత్వం పదే పదే స్పష్టం చేసిందని అధికార ప్రతినిధి నేడు చెప్పారు.

అచ్యుతమీనన్ ప్రభృతులు ఢిల్లీ పయనం

త్రివేంద్రం, నవంబరు 17 : కేరళ కాంగ్రెసును చీల్చుకోవడం ద్వారా రాష్ట్రంలో ఐక్యసంఘటనను, మంత్రివర్గాన్ని విస్తరించే విషయమై చర్చలు జరిపేందుకు ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ అంతోని, హోం మంత్రి కాంగ్రెసు శాసనసభా పక్షం నాయకుడు శ్రీ కరుణాకరన్ నేడు ఢిల్లీ వచ్చారు.

వీరు విమానాశ్రయం వద్ద పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, తమ చర్చల ఫలితాల పట్ల ఆశాభావం వ్యక్తం చేశారు.

ఐక్యసంఘటనలోని ఇతర భాగస్వామ్య పక్షాల నాయకులు కూడా ఢిల్లీ వెడరాలని ప్రభించగా, అవసరమయితే వారిని కూడా రమ్మని కోరడం జరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

మంత్రివర్గ విస్తరణ పట్ల అంతా హర్షం తెలిపారని, అందుకే తాము ఢిల్లీ నెడుతున్నామని పి. పి. సి. అధ్యక్షుడు అన్నారు.

—:o:—

రష్యాచే సోయుజ్—20 వ్యోమనౌక ప్రయోగం

మాస్కో, నవంబరు 17 : సోవియట్ యూనియన్ నేడు మానవ రహితమైన సోయుజ—20 వ్యోమనౌకను రోదసిలోకి ప్రయోగించింది. టాస్ వార్తాసంస్థ తెలియజేసింది.

ద్రవ్యోల్బణ ప్రభావం నుంచి విముక్తికి కృషి : పారిశ్రామిక దేశాల ప్రకట

రాంబోయిల్, ఫ్రాన్స్, నవంబరు 17 : నిరాటంకమైన ద్రవ్యోల్బణ ప్రభావం నుంచి ప్రపంచాన్ని విముక్తంచేసి శాశ్వతమైన ఆర్థికాభివృద్ధిని పునరుద్ధరించడానికి కలిసికట్టుగా కృషి చేస్తామని అరు ప్రముఖ పారిశ్రామిక దేశాల ప్రభుత్వాధినేతలు నేడు ఉద్ఘాటించారు.

ప్రపంచ ఆర్థిక పునరుజ్జీవన కృషిదెబ్బతిని వచ్చునని వాణిజ్యరక్షణ దృష్టి ఆసేది సహకారాన్ని నాశనం చేయవచ్చునని ఏర్పడిన భయాలను పారద్రోలడానికి అమెరికా, జపాన్, పశ్చిమజర్మనీ, ఇటలీ ఫ్రాన్స్, బ్రిటన్ దేశాల నాయకులు నేడు తమ ప్రకటన ద్వారా ప్రయత్నించారు.

ఇక్కడ జరిగిన శిఖరాగ్రసభ ఫలితాలను ఫ్రాన్స్ అధ్యక్షుడు, అమెరికా అధ్యక్షుడు ఎంతగానో శ్లాఘించారు. ఇరోధిక ఉపాధి అవకాశాలు, ద్రవ్యోల్బణం తగ్గడల ఆర్థిక భద్రత దృష్టి పెరుగుదల సమాకారే రోజులు తమదేశాల ప్రజలకు రానున్నాయని అమెరికా అధ్యక్షులు ఫోర్డ్ పేర్కొన్నారు.

—:o:—

భారత్—బంగ్లా సరిహద్దులో ప్రశాంతి

న్యూఢిల్లీ, నవంబరు 17 : భారత్, బంగ్లాదేశ్ భద్రతా దళాల మధ్య సరిహద్దు ప్రాంతంలో ఘర్షణలు గురించి కొన్ని అంతర్జాతీయ పత్రికలలో ఎచ్చిన వార్తలు పచ్చి అబద్ధాలు, దురుద్దేశపూరితాలు, పూహాకల్పితాలు అని భారత్ నేడు పేర్కొన్నది.

సరిహద్దులో సాయుధ చొరబాట్లు జరిగినట్లు కూడా ఆ వార్తలు పేర్కొన్నాయి.

భారత్, బంగ్లాదేశ్ సరిహద్దు ప్రశాంతంగా వున్నదని, ప్రయాణికులు, వస్తువులు రవాణా మామూలుగా సాగిపోతున్నదని అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు.

అసమానతలపై పోరాటంలో మహిళల పాత్ర:ప్రధాని ఉద్బోధ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 17 : ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఇవాళ మధ్యాహ్నం పబ్లిక్‌గార్డెన్స్‌లో జరిగిన మహిళల బ్రహ్మాండమైన సభలో మాట్లాడుతూ మన ప్రాచీన, ఆధునిక పద్ధతులలో మంచినంతా గ్రహించి కాలానికి అనుగుణమైన కొత్త పద్ధతిని అవలంబిస్తే అత్యున్నతికి, దేశాభ్యుదయానికి తోడ్పడగలదని ఉద్బోధించారు. మన దేశం స్వయం పోషకత్వాన్ని సాధించాలన్నారు.

రాజధాని చరిత్రలో కనీ వినీ ఎరుగని విధంగా ప్రధాని దర్శనం కోసం రాజధాని నుంచి రాష్ట్రం నలుమూలల నుంచి ఉదయం నుంచి పబ్లిక్‌గార్డెన్స్‌లోకి రాప్రారంభించారు. సమావేశం ఆరంభమయ్యేసరికి వేలాది మహిళలు, పిల్లలు అక్కడ చేరారు. చాలా ముఖ్యులయినవారికి తప్ప పురుషులకు ప్రవేశంలేదు.

ప్రధాని దర్శనం కోసం పూలతో అలంకరించబడిన ఉన్నతమైన వేదికను ఎక్కడంతోటే కరతాళధ్వనులు మిన్నుముట్టాయి. మంత్రిణి శ్రీమతి లక్ష్మీదేవి ప్రధానికి, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సంజయ్‌గాంధికి పుష్పమాలలు సమర్పించారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఆత్యయిక పరిస్థితి ప్రకటించాక ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హైదరాబాద్ వచ్చిన సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇచ్చిన అఖండ స్వాగతానికి ప్రజలకు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు చెప్పారు. మొట్టమొదట మనకే అవకాశం ఇవ్వడం మన అదృష్టం అని ముఖ్యమంత్రి అన్నప్పుడు మహిళలు కరతాళధ్వనులు చేశారు. కొన్ని దుష్టశక్తులు ప్రజాస్వామ్యాన్ని దెబ్బకొట్టి యత్నించినప్పుడు అత్యయిక పరిస్థితి ప్రకటించవలసిన అవసరం ఏర్పడిందని ఆమె చెప్పారు.

పోలీసు అధికారులు అనేక ప్రదేశాలలో ప్రాంతాలలో పని చేయవలసివస్తుంది. వారు తమ మనస్సు సంయమన పరచుకోకుండా, నిరాయుధులతో వ్యవహరించాలని శ్రీమతి గాంధి ఉద్బోధించారు.

ప్రభుత్వ ధ్యేయమైన సంక్షేమ రాజ్యస్థాపన కృషికి పోలీసు అధికారులు అంకితమై పని చెయ్యాలని శ్రీమతి గాంధి అన్నారు.

భద్రతా చర్యలు గురించి ప్రధానమంత్రి ప్రస్తావిస్తూ, "నీ పొరుగింటి వారు నేడు దాడులు చేస్తారు. మేమేమి చేయలేము. అందువల్ల మంచి పొరుగువారు కావాలి. సమాజానికి ప్రయోజనం కలిగించేటట్లు పోలీసులు మసలుకుంటారు. వారు ఎప్పుడూ ప్రజాసేవకులు కావాలి. ఇందువల్ల ఎవరూ ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది" అని పేర్కొన్నారు.

నేడు, రేపు పని చేస్తారు వారు పోలీసులు కాదు సంరక్షకులుగా పనిచేస్తారు. పోలీసు వ్యవస్థ అంతా నేడు మారిపోవాలి. లోపాలు తొలగించాలి" అని ప్రధాని హితవు చెప్పారు.

కొత్తగా దక్షిణ సీమను ఎదిరించి అనుకూలత పొందడానికి ప్రజలతో మమేకమై, వారిని ఎదుగుదలకు చేయూతనిస్తేనే సాధ్యమని శ్రీమతి గాంధి పేర్కొనింది.

పోలీసు సిబ్బంది ప్రవర్తనలో నైతిక

(మిగతా 3 వ పేజీలో)

"జై దరిమణులారా నమస్కారం" అని తెలుగులో చెప్పేసరికి మహిళలు హర్షధ్వనులతో కరతాళధ్వనులు చేశారు. తరువాత ఆమె హిందీ, ఇంగ్లీషులలో మాట్లాడారు.

ఆమె ప్రసంగంలో ఇలా చెప్పారు : "ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించడం నాకు సంతోషంగా ఉంది. స్వతంత్ర సమరంలో మహిళలకోసం చేసిన త్యాగాలు చేసి, కష్టాలు అనుభవించిన స్వాతంత్ర్య పోరాటంతో మన సమరం ఆగిపోలేదు. మన సమాజంలో ఉన్న అసమానతలను తొలగించుకోవడానికి, చెడుసంప్రదాయాలను నిర్మూలించుకోడానికి పాటుపడుతున్నాము. మనకు సంస్కృతి మహిమాన్వితమైనది, సాంప్రదాయములు మహోత్కృష్టమైనవి. మన దేశంలో అనేక భాషలు, మతాలు, కులాలు, సాంప్రదాయాలు ఉన్నవి. వాటి ఏకత్వకతను నిలుపుకొంటూ, దేశ శ్రేయస్సుకు మనం కృషి చేయాలి! భాగ్యవంతులకు పేదలకు మధ పేద్ద అగాధం ఉంటే భాషల మధ్య వైషమ్యాలు ఉంటే దేశంలో శాంతి ఉండజాలదు. అందువలనే బలహీనవర్గాల సముద్ధరించాలి. సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించాలని మేము కృషి చేస్తున్నాము. బాధ్యత లేని హక్కు ఉండజాలదు. ప్రత్యేక శిక్షణ ద్వారా అప్పటికన్నా మంచి చదువులు, మంచి ఉద్యోగాలు కల్పించి వారి జీవితాలను మెరుగుచేయవచ్చు. పౌరశుద్ధము, పుష్టికర ఆహార పదార్థములు నాడుట, కుటుంబ నియంత్రణ మహిళలు బాగా పాటించాలి.

హైదరాబాదులోని పోలీస్ అకాడమీ నూతన భవనాలకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి 17వ తేదీన లాంఛనంగా ప్రారంభోత్సవం జరిపారు. 1968లో నిర్మింపబడిన ఈ అకాడమీ గత జనవరిలో హైదరాబాద్‌కు తరలించబడింది. శిక్షణ పొందిన ఏకైక మహిళ శ్రీమతి ఎస్. కె. మెహ్రా (ఐ. పి. ఎస్.), అకాడమీ డైరెక్టర్ శ్రీ ఎస్. ఎం. ఉదయాజ, డిప్యూటీ డైరెక్టర్ మహమూద్‌బిన్‌మహమూద్ చిత్రంలో వున్నారు

అత్యవసర పరిస్థితి సడలించే యోచనలేదు: ఓం మెహతా ప్రకటన

ఇంఫాల్, నవంబరు 17 : అత్యవసరపరిస్థితిని ప్రకటించడానికి గల పరిస్థితులు తలెత్తి రావన్న నమ్మకం కుదిరే వరకు అత్యవసర పరిస్థితిని సడలించే ప్రసక్తేదీ లేదని హోంమంత్రి శ్రీ ఓంమెహతా నేడిక్కడ చెప్పారు.

శ్రీ మెహతా ఇక్కడ సందర్శించి నేడు మీడియాకు వెళ్లకముందు పత్రికా వాళ్లతో మాట్లాడుతూ, రాజకీయ పార్టీలు, సమాజం ప్రజాస్వామ్య వ్యవస్థకు, రాజ్యాంగ వ్యవస్థకు నష్టం కలుగకుండా చర్యలు తీసుకోవలసి ఉన్నారు.

అత్యవసర పరిస్థితి సమయంలో పాటించబడుతున్న ప్రయోజనాలను పటిష్టం చేసుకోవడం ముఖ్యమని శ్రీ మెహతా పత్రికా వెల్లడించారు.

త్రిపుర రాష్ట్రంలో కొందరు ప్రజల సంక్షేమానికి పోరాడుతూ మంత్రిత్వ శాఖను 35 లక్షల రూపాయలు కేటాయించినట్లు ఆయన తెలిపారు.

తిరుపతి దేవాలయంలో ప్రధాని పేరిట అర్చనలు

తిరుమల, నవంబరు 17 : నవంబర్ 19వ తేదీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి జన్మదినోత్సవం సందర్భంగా, తిరుమల దేవస్థానం వారి దేవాలయాన్నింటిలోను శ్రీమతి గాంధి గోత్ర నామాలతో అర్చనలు చేస్తారు.

—:o:—

ప్రధాని ఢిల్లీ చేరిక

న్యూఢిల్లీ, నవంబరు 17 : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తమ హైదరాబాద్ పర్యటన ముగించుకుని, నేడు ఢిల్లీ ఇక్కడకు తిరిగివచ్చారు.

బలహీనవర్గాల సముద్ధరణ కృషికి పోలీసు సిబ్బంది తోడ్పాటు: ప్రధాని విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 17: అర్థిక సాంఘిక రంగాలలో ఎన్నున్న పనూర్చు పరిణామాలు దృష్ట్యా పోలీసు సిబ్బంది బాధ్యతలు పెరుగుతున్నాయని ప్రజలకిశ్వాసాన్నిగా కలిగించి స్వచ్ఛందంగా పొందడం ద్వారా సమాజంలో రాజ్యమహత్తర ప్రయోజనాలు చేకూర్చే సమాజ కుని బలహీన వర్గాల ప్రజలకు రక్షణ లభించేలా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఉద్బోధించారు.

[illegible] పునరుజ్జీవన కృషి దెబ్బతిని వచ్చునని వాణిజ్యరక్షణ దృష్టి ఆసేది సహకారాన్ని నాశనం చేయవచ్చునని ఏర్పడిన భయాలను పారద్రోలడానికి అమెరికా, జపాన్, పశ్చిమజర్మనీ, ఇటలీ ఫ్రాన్స్, బ్రిటన్ దేశాల నాయకులు నేడు తమ ప్రకటన ద్వారా ప్రయత్నించారు.

ఇక్కడ జరిగిన శిఖరాగ్రసభ ఫలితాలను ఫ్రాన్స్ అధ్యక్షుడు, అమెరికా అధ్యక్షుడు ఎంతగానో శ్లాఘించారు. ఇరోధిక ఉపాధి అవకాశాలు, ద్రవ్యోల్బణం తగ్గడల ఆర్థిక భద్రత దృష్టి పెరుగుదల సమాకారే రోజులు తమదేశాల ప్రజలకు రానున్నాయని అమెరికా అధ్యక్షులు ఫోర్డ్ పేర్కొన్నారు.

—:o:—

బంగ్లా సైన్యంలో సాయుధ ఘర్షణ : పలువురి మృతి

అగర్తలా, నవంబర్ 17 : ఎటుగాంగ్ వార్తలు అందాయి.

కంటోన్మెంట్‌లో పుట్టు బంగ్లాదేశ్ సైన్యంలో ఏడుగురు ఆఫీసర్లు సహా పలువురు రెండు ప్రత్యర్థి వర్గాల మధ్య నవంబర్ 13, సైనికులు తమ సంఘర్షణల్లో చురగం 14 తేదీలలో సాయుధ సంఘర్షణలు జరిగాయి. అయితే వారు ఏ వర్గానికి చెందినవి జరిగాయని నేడిక్కడకు ప్రత్యక్షసాక్షులు తెలియ రాలేదు.

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి సుస్వాగతం

ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి-జిందాబాద్
కష్టించి పని చేయుట, అధికోత్పత్తి మా ధ్యేయం
మేము 20 సూత్రాల పథకమును బలపరుస్తున్నాము
హైదరాబాద్ ఆటో టెక్నీషియన్స్ యూనియన్ (రిజిష్టర్డు)
నెం. 15-1-433, పాత పేటాబాదా,
హైదరాబాద్-500012. ఫోన్: 51870

నవంబర్ 22 ఉదయం ఆటతో

జయలక్ష్మి

స్వప్నం సరళం తారలు

నెల్లూరు వాస్తవ్యురాలు.
స్కూల్లో చదివేరోజులనుండి సినిమాల్లో చేరేవరకూ ఎన్నో నాటకాలు, నాటికలు ప్రదర్శించి మంచి నాటకానుభవం గడించిన చక్కని నటి.
ఈ చిత్రంలో ఆడబిడ్డ తాండరపాటుకు, మొండితనానికి, అనుమానానికి ప్రతిరూపమయిన జయలక్ష్మి పాత్రలో ఆంధ్రావనికి పరిచయం కాబోతుంది.

మాటలు వాకాయల్ రాజు
శ్రీలక్ష్మీ నరసింహ ఫిల్మ్స్

రఘురామ (తారకరామ), సీతారామ (శ్రీతారకరామ), నవభారత్

గంటల పంచాంగం

శ్రీ రాక్షసనామ సం. కార్తిక శుద్ధ పూర్ణిమ
1975వ సం నవంబరు 18 మంగళవారం:
మేషం: శుద్ధ పూర్ణిమ: తా. 3.58, బవము: సా. 4.48, వర్జ్యం: తె. 5.37 మొదలు —

1975వ సం. నవంబరు 19 బుధవారం
బుధ: బహుళపాడ్యమి: తె. 4.54, కృత్తిక: సా. 6.28, శేషవర్జ్యం: ఉ. 7.21 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నెరవర యుపకారము తనమనంబున కగు దా
పొరులక్కు నవి సేయకునికి
పరాయణము పరమధర్మవిధులు కెల్లన్
(మహాభారతము)

శ్రీ రాక్షసనామ సం కార్తిక శుద్ధ పూర్ణిమ
మంగళవారం

ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు

ఈ సంవత్సరం పంటలు బాగానే ఉన్నాయని వార్తల తెలుపుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాలలోనయితే వానలు ఎక్కువగా పడటంవలన కొంత నష్టం వచ్చినట్లుకూడా తెలుస్తోంది. ఈ నష్టం ఎంతమాత్రం ఉంటుందో క్రమంగా కానీ తెలియదు. ఇంతలో ధాన్యం ధరలు పడే ప్రమాదం ఉందని గుర్తించి ప్రభుత్వం వారు వివిధ రాష్ట్రాలలో కొనుగోలు కార్యక్రమాలని పెంచుతారని వార్తలని బట్టి తెలుసుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం మీద రెండు నందల కొనుగోలు, సేకరణ కేంద్రాలు పని చేస్తాయని అధికారులు చెప్పేస్తున్నారు. పంజాబులో రెండు నందల ఏభయి ఎనిమిది, ఉత్తర ప్రదేశ్‌లో నూట ఎనభయి మూడు, హర్యానాలో నూట పది, మధ్యప్రదేశ్‌లో నూట ఏభయి అయిదు మండీలు కొనుగోలు, సేకరణ ఏర్పాట్లు చేస్తున్నాయట. తమిళనాడులో ఏభయిరెండు కేంద్రాలు మాత్రమే కురుస్తే ధాన్యం కొనుగోలుకి పని చేస్తున్నాయట. తన రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి సంఖ్యలు లక్షిన రాష్ట్రాలకి ఏమాత్రం తీసిపోవు కనుక మొత్తం కేంద్రాల సంఖ్య కూడా తగినట్టు అధికం అవుతుందని ఎదురుచూడవచ్చు. ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యాలకి పేరుపొందిన రాష్ట్రం, ఇక్కడ నీటి ఎద్దడి ప్రాంతాలకి కొదువ లేదుకాని అనేక కారణాల వలన అత్యధికంగా ధాన్యం నష్టపడే ప్రాంతంగా పేరు పొందింది. ఇటీవలే ధాన్యం అవరోధాలు లేకుండా రాష్ట్రంలో అని చోటులకీ రవాణా అవటానికి ప్రభుత్వంవారు అనుమతి ఇచ్చినట్లు ప్రకటించారు ఈ నిర్ణయం ఫలితంగా ధరలలో ఎక్కువ తక్కువలు నిర్దుకుపోతాయని అనిపించా. ఇ ధరలు పడిపోతాయన్న ఆందోళన ఈ సందర్భంలో అంత తేలికగా అర్థంకాదు. వ్యవసాయం మీగనే ఆధారపడేవారు తమకి గిట్టుబాటు ధరలు కావాలని కోరుకొనటం సహజం. సామాన్య జనం ఆహారపదార్థాల ధరలు పడాలని కోరటం కూడా సహజమే. ఈ రెండు కోరికలని సమన్వయ పరచటం అధికారంలో ఉన్నవారి పని. ధాన్యం సేకరణ, పంపిణీ ఖర్చులు అదుపులో ఉన్నట్లయితే పై కోరికలు రెండూ అంత కుదరకుండా పోయేవికావు. ఈ విషయాన్ని గురించి కొంత అనుశీలన జరుగటం అవసరం.

అహ్మదాబాదు వైద్య కళాశాలలో "హిప్నాసిస్" ద్వారా పలు రకాల వ్యాధులకు చికిత్స

న్యూఢిల్లీ, నవంబరు 17: అహ్మదాబాదులోని మున్సిపల్ వైద్య కళాశాలలో హిప్నాసిస్ అనే మానసిక వ్యాధి, మానసికమైన నపుంసకత్వం, వ్యర్థత, నిద్రలేమి, పరీక్షభయం, "హిస్టీరియా సంబంధమైన అంధత్వం" మరి అనేక రకాల వ్యాధులకు చికిత్స చేయడానికి "హిప్నాసిస్" (రోగి చైతన్యాన్ని అతని అదీనం నుంచి తప్పించే ప్రక్రియ) ఉపయోగిస్తున్నట్లు ఆ కళాశాల మానవ శరీర ధర్మశాస్త్రం ప్రొఫెసర్ డా. హెచ్. జానా తెలిపారు.

తమ కళాశాలలో రోగికి హిప్నాసిస్‌ద్వారా స్పృహజ్ఞానం రకుండా చేసి, చెంబోడి ఉన్నితిత్తి (థైరాయిడ్) గ్రంథి చికిత్స చేసినట్లు అయుర్వేద భారతీయ వైద్య గరిరోధనమండలి సమావేశంలో ఉపన్యసిస్తూ తెలిపారు.

రోగులకు మత్తు చేయడంలో హిప్నాసిస్‌ను ఉపయోగిస్తున్న వైద్య కళాశాల ఇది ఒక్కటే. ఇంతవరకు 150 మందికి పైగా రోగులు హిప్నాటిక్ చికిత్సపొందినట్లు డా. జానా వివరించారు.

బాధ లేకుండా దన్ను పట్టేట్లు చేయడానికి దంతాలు పీకడానికి, పుట్టుకలకు కేసులో బాధ తగ్గించడానికి పాశ్చాత్యదేశాలలో హిప్నాసిస్ ఒక వైద్య ప్రక్రియగా ఆమోదం పొందిందని అయన అన్నారు.

అహ్మదాబాదు మున్సిపల్ వైద్య కళాశాలలో హిప్నాసిస్ ద్వారా చికిత్స పొందిన వారిలో అత్యధిక సంఖ్యాకులైన రోగుల ఆయుర్వా— న్యూరోసిస్ లో బాధ పడుతున్నవారు. హిస్టీరియాకి సంబంధించిన బాధలు పదుగురు వక్షులు, హిస్టీరియా సంబంధమైన అంధత్వంతో బాధపడుతున్నవారు ఒకరు, "మైన్ హిప్నాసిస్" అని వ్యక్తికి హిప్నాసిస్ ద్వారా చికిత్స పొందినట్లు డా. జానా వివరించారు.

రోగిని "హిప్నటైజ్" చేయడానికి ఒక నిలువుటద్దం కూడా పట్టుకుని, ఆతడు నిలువుకి ((బాడీ) తిరిగా అతనికి ఎదే రకాల "సూచనలు" చేయడంజరుగుతుంది డా. జానా తెలిపారు. తదుపరిగా "నీవు నిద్రపోతున్నావు" అని రోగికి సూచనా అతని మస్తిష్కం స్పందనం అధికం అవుతుంది. అనే విధంగా రోగి నిద్రపోతున్నట్టు ఉన్నట్టుగా గమనించి, అతని 'ఆందోళన, బాధా నివారించబడుతుంది, స్త్రీల బుతుక్రమాన్ని కూడా హిప్నటైజ్ చేసి నియంత్రించినట్లు డా. జానా వివరించారు.

రోగి నిద్రపోతున్నట్టుగా అతని మెదడు స్పృహగానే ఉంటుంది. నిద్ర, యాంత్రిక నిద్ర కాదు. అయితే పాక్షికంగా నిద్రపోతుంది. అయితే హిప్నటిజం స్థితిలో ఉన్నప్పుడు హిప్నాటైజ్ చేసిన వారు ఆత్మహత్యకు పాల్పడేప్రమాదం కలదని డా. జానా హెచ్చరికచేశారు. అయితే వ్యక్తులు ఇష్టపూర్తిగా సంపూర్ణ సహకారం అందించ జేస్తేనే ఈ ప్రక్రియను వినియోగించ దగునని అయన అన్నారు

ఈ కారణం చేతనే రహస్యాలను బయటకు లాగేందుకు గూఢచారులను హిప్నోటైజ్ చేసే వీలు లేదని, మాజీప్రధాని అహ్మదాబాదుకు పోవడానికి కూడా ఈ పద్ధతి ఉపయోగపడదని డా. జానా తెలిపారు. హిప్నాసిస్ ప్రయోజనాలను గూర్చి కొందరు హిప్నాటిస్టులు అతిశయోక్తులు చెప్పినప్పటికీ, వైద్య శాస్త్రంలో దాని ప్రయోజనం ఉన్నదన్న విషయం ధృవపడిందని, భారతీయ వైద్య పరిశోధనా మండలి హిప్నోటిక్ చికిత్సా పథకాలు చేయాలని కార్యాలని అయన కోరారు

ఇండియన్ సొసైటీ ఫర్ క్లినికల్ అండ్ ఎక్స్‌పెరిమెంటల్ హిప్నటిజం ఆధ్వర్యంలో 70 మంది సభ్యులు ఉన్నట్లు డా. జానా పేర్కొన్నారు.

విజయవాడలో 'మ్యూజికల్ నైట్'

విజయవాడ, నవంబరు 17 : విజయవాడలో కొత్తగా ఏర్పాటయిన సాంబశివ కల్చరల్ అర్గనైజేషన్‌వారు యీ నెల 23 సాయంకాలం 5 గంటలకు స్టేడియం గ్రౌండ్స్‌లో 'మినిక్రి', మ్యూజికల్‌నైట్"ను నిర్వహిస్తున్నారు.

మద్రాసుకు చెందిన "మ్యుక్రిమ్స్" అనే బృందం పదులు హిందీ సినిమా పాటలు పాడతారు. ఆంధ్రకు చెందిన అద్భుత మిమిక్రి కళాకారులు కూడా ప్రదర్శనలు ఇస్తారు.

పశ్చిమ గోదావరి శ్రేయస్సు సంచిం

ఏలూరు, నవంబరు 17: పశ్చిమగోదావరి జిల్లా ప్రజలకు సంబంధించిన కార్యక్రమాలు చేయడం యిటీవల ఎక్కువ అయింది. శ్రీ సి.నారాయణరెడ్డి అధ్యక్షతన సమావేశం అయింది.

ప్రదర్శనలు యు. కె. లాస్, నివాస్, సింహాచలం, నాగ ప్రసాద్, యుగపాత్ర కన్నయ్య అదివారాయణ, బోగరు సూర్యనారాయణ, బి. సుబ్బారావు, బి. సూర్యనారాయణ, ప్రభాకర్, పాలిశెట్టి, బి. అప్పారావు, రాజమన్నారాయణ ప్రసంగించారు.

ప్రధాన 20 సూత్రాల అర్థిక కార్యక్రమం పట్ల ఇంకా వర్గాలను ప్రచారం అవసరమవుతుందన్నారు.

అనంతపురం జిల్లాలో గ్రంథాలయ ప్రగతి

జాతీయ స్థాయిలో జరుగుచున్న అక్షరాస్యత పనులు (గ్రంథాలయ సర్వీసు) అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ సభ్యులు జిల్లాలో నిరక్షరాస్యులు కృషి, ఆచరణయోగ్యమైన భవిష్యత్ కార్యక్రమాల గురించి తెలుసుకోవడం సమంజసం.

అనంతపురంజిల్లా జనాభా 2115355 అక్షరాస్యుల సంఖ్య మొత్తం జనాభాలో 23.68 శాతం. జిల్లాలో గ్రంథాలయ సేవలను క్రమబద్ధం చేసేటందుకు పటిష్టంగా ఏర్పాటయినది జిల్లా గ్రంథాలయ సంస్థ. ఈ సంస్థకు అధ్యక్షులుగా ఉండి గ్రంథాలయోద్యమానికి కృషి సల్పిన మాన్యులు శ్రీ పుట్టపర్తి రామనారాయణులు, కల్లూరు సుబ్బారావు, కె. ఎ. వేమారెడ్డి, ఎం. ఎస్. నరసింహం, స్మరణీయులు.

సమర్థవంతంగా నడుపుతున్నవారు ఏ సంస్థ అయినా ఆర్థికంగా పటిష్టమైన, ప్రజాసామాన్యానికి బహుముఖమైన సేవలను అందజేయగలదనే సత్యాన్ని నిరూపించిన వారు అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రస్తుత అధ్యక్షుడు శ్రీ పి. లక్ష్మీనారాయణరెడ్డి గారు. ఒక సంవత్సర కాలంలో అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ సాగించిన కృషి అద్భుతమైనది.

1974 జనవరి 9వ తేదీన శ్రీ పి. లక్ష్మీనారాయణరెడ్డిగారు చేపట్టిన

బత్తుల వెంకటరామిరెడ్డి
జిల్లా గ్రంథాలయ సంస్థ సభ్యులు,
అనంతపురం

ఎన్నికయిన లోడనే సంస్థలోని లోటుపాట్లను గమనించి, గ్రంథాలయ సిబ్బంది సత్వర వసూలుకు, భవన నిర్మాణానికి ఉచిత స్థల సంపాదనకు, గ్రంథాలయాలలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు తమ దృష్టిని కేంద్రీకరించారు. గ్రంథాలయపు సభ్యులు 2 లక్షల వరకు వసూలు చేసి, తత్ఫలితమైన మొత్తమును ప్రభుత్వానికి గ్రాంటుగా రాబట్టి, రాజారాంమోహనరాయ్ పౌండేషన్ నిధి నుండి 20 వేలు, స్పెషల్ గ్రాంటు 70 వేలు సేకరించి సంస్థను ఆర్థికంగా పటిష్టమొనర్చారు.

ఎన్నికయిన తరువాత సంస్థ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, పట్టణ ప్రముఖులు, పత్రికా విలేకరులు, మీ సమక్షంలో పలు సార్లు సమావేశాలు నిర్వహించి, ప్రజలలో గ్రంథాలయ ప్రాముఖ్యతను తెలియజేసి, గ్రంథాలయ సభ్యులు పెరుగునట్లు కృషి చేయడం జరిగింది, వారికి ప్రత్యేకంగా జిల్లాలు అంతటా పర్యటించి, ప్రచారాలు చేసి, గ్రంథాలయ పర్యవేక్షకులు పర్యటించి ప్రోత్సహించారు. సభ్యులకి చందాలు సంబంధించి రాయితీలు కలుగజేసి, ఉద్యోగులు కుటుంబాలకు సగం మరియు పౌరసరఫరాలు సౌకర్యములు కల్పించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి.

అయన్ను క్లబ్‌వారి సహకారంతో కేంద్ర గ్రంథాలయమునకు విద్యుద్దీపములు ఏర్పాటు చేసారు. కేంద్ర గ్రంథాలయమునకు ప్రభుత్వం వారి సహకారముగ పొందబడిన స్థలములో 2 లక్షల రూపాయల వ్యయముతో ఎనిమిదిన్నర వేల రూపాయల ఖర్చుతో కేంద్రానికి ఏర్పాటుచేయడం స్వేచ్ఛగా పెట్టుకుని తోలి చర్యగా అమరచబడిన గ్రంథాలయానికి 75 వేల రూపాయలు, ఫర్నిచరుకు రు. 10 వేలు బుక్ డిపాజిట్ సెంటరు నిర్వహణకు రు. 2300లు మంజూరు చేయడం జరిగింది.

ఈ సంవత్సరం నుండి ప్రతి గ్రంథాలయానికి ఒక్కొక్క పుస్తకం చొప్పున ప్రభుత్వం వారు ఇచ్చిన పుస్తకాలు, ప్రజల సౌకర్యమునకు ఉపయోగపడునట్లు, పల్లెటూరి గ్రంథాలయాలకు పంపిణీ చేయడం జరుగుతుంది.

ఈ సంవత్సరం నుండి ప్రతి గ్రంథాలయ సిబ్బందికి ప్రత్యేక పదోన్నతులు కల్పించడం, ప్రతి సంవత్సరం ఇంక్రిమెంటు ఇవ్వడం, గ్రంథాలయ సిబ్బందికి 4 నెలల నుండి 6 నెలలకు జీతాలు పెంచడం, రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన సంఘం గ్రంథాలయ సంస్థల అర్థిక పరిస్థితులు మెరుగై జిల్లాలో గ్రంథాలయ సంస్థల అర్థిక పరిస్థితులు మెరుగై జిల్లాలో గ్రంథాలయ సేవను విస్తరింపజేయడానికి అవకాశములు పెరిగి సంవత్సరం 5 వేల జనాభా కలిగిన ప్రతి గ్రామంలోను, శాఖా గ్రంథాలయం, దీని జనాభా కలిగిన గ్రామాలలో పుస్తక పంపిణీ కేంద్రాలను ఏర్పాటుచేయడం స్వేచ్ఛగా పెట్టుకుని తోలి చర్యగా అమరచబడిన గ్రంథాలయానికి 75 వేల రూపాయలు, ఫర్నిచరుకు రు. 10 వేలు బుక్ డిపాజిట్ సెంటరు నిర్వహణకు రు. 2300లు మంజూరు చేయడం జరిగింది.

ఈ సంవత్సరం నుండి ప్రతి గ్రంథాలయ సిబ్బందికి ప్రత్యేక పదోన్నతులు కల్పించడం, ప్రభుత్వం వారు ఇచ్చిన పుస్తకాలు, ప్రజల సౌకర్యమునకు ఉపయోగపడునట్లు, పల్లెటూరి గ్రంథాలయాలకు పంపిణీ చేయడం జరుగుతుం

నటీ నటులు కావలెను

భారీ బ్రహ్మాండంగా [illegible] ఎంప్లాయిస్ నటించటానికి [illegible] నటీనటులు వాయిద్యకారులు, డ్యాన్సర్ కావలెను వెంటనే తెలుపగలరు. వివరాలకు, సెల్ 25 సైకి. కవరు జవాబు తక్షణం పంపాలి. అనుభవం లేనివారు వద్దు.

ఏ ఎం రెడ్డి, ఎస్ నాగులవరం, సంధ్యాల R.S.

వీలునామా నోటీసు

(Wc 2 of 1975)

గుంటూరుజిల్లా కొల్లూరు సబ్‌డిస్ట్రిక్టు దోనేపూడి గ్రామ కాపురస్థుడు నిమ్మగడ్డ సోమశేఖర వుగారి కుమారుడు వీరయ్యచౌదరి అనువారు తను, తన వైకల్య మైనవారు కుమారుడు సత్యశంబూ శ్రీనివాస్ అనువారలు 14—3—1970 తేదీన వాటాలజాబితా ద్వారాకొన్నట్లుగాను ఆ వాటాలజాబితాలో తన రాలాకు స్థిరాస్తులు తమ తదనంతరం తన భార్య హంసవేణి, కుమార్తెలు లక్ష్మీకాంతమ్మ, విజయలక్ష్మి, లీలాకుమారి అనువారిలు సమాన భాగములుగా సంక్రమించి హక్కులలో [illegible] తన వైనరు కుమారుడు తన వాటా ఆస్తిలో ఏహక్కు లేనట్లుగాను, కుమార్తెలు రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, లీలాకుమారి వైనర్లయినందున వైనర్లు తమ తమ హంసవేణి గార్జియన్‌గా వ్యవహరించవలసినదని యున్నది 2 నవంబరు 1973 తేదీన ఒక వీలునామా వ్రాయుచు గారు వీలునామా రిజిస్టరు కాకమునుపే తి 5 నవంబరు 1973 తేదీన దోనేపూడి గ్రామములో చనిపోయినారని చెప్పుచూ సదరు వీలునామా రిజిస్టరు చేయవలసినదిగా కోరుతూ 10—11—75 తేదీన నిమ్మగడ్డ వీరయ్య చౌదరిగారి భార్య హంసవేణిగారిచే కొల్లూరు సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో దాఖలు చేయబడినది.

సదరు వీలునామా ఉత్పత్తి విషయమై 19.12 1975 న సం. తేదీన పగలు 10.30 గంటలకు కొల్లూరు సబ్‌రిజిస్ట్రారుఆఫీసులో విచారణ జరుగునని కావున సదరు వీలునామా ఉత్పత్తి విషయమై ఆక్షేపణ చేయగోరువారు తమ సాక్షి సాధనములతో స్వయముగా గాని అధికారము పొందిన వకీలు ద్వారాగాని, హాజరయి తమ తమ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. సాక్షులకు సమనులు చేయించగోరువారు పాయిదాకు 10 రోజుల ముందుగా హాజరై ప్రాసెస్సు ఫీజులు చెల్లించవలయును.

ఏ వెంకటేశ్వరరావు,
బి.కాం. ఎల్.ఎల్.బి.,
కొల్లూరు. సబ్ రిజిస్ట్రార్.

ఆంధ్రా యూనివర్సిటి

ప్రకటన

క్రింద సూచించిన 1976 మార్చి/ఏప్రిలులో నిర్వహించే పరీక్షలకు ప్రయివేటుగా హాజరవుతున్న అభ్యర్థులకు మరియు ఫెయిలైన యుండి ప్రస్తుతం న్యూస్కీము బి. ఏ., బి.ఎస్‌సి పరీక్షలకు మొదట, రెండవ, మూడవ సంవత్సరం పరీక్షలకు పార్టు II మరియు III లలో గ్రూపు సబ్జెక్టులకు హాజరవుతున్న అభ్యర్థులకు తెలియచేయడమేమనగా ఈ క్రింది సబ్జెక్టులకు ప్రశ్న పత్రములు మొదటి, రెండవ మూడవ సంవత్సరములలో పెయిన్ మరియు అప్లయిడ్ సబ్జెక్టులకు అన్నిసేపర్లు ఆబ్జెక్టివ్ టైపువుమరియు ఎస్సేఆన్‌క్వశ్చెన్స్‌రూపంలో క్రొత్త పద్ధతిలో వుండగలవు.

ఈ సబ్జెక్టులలో ప్రశ్న పత్రములు, అన్ని అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు పంపబడిన సమానా ప్రశ్నాపత్రములు ప్రకారము రూపొందించబడును ఈ సమానా ప్రశ్న పత్రములను దగ్గరి కళాశాల ప్రిన్సిపాల్సు నుండి తెలుసుకొనవలసిందిగా పై అభ్యర్థులకు తెలియచేయడమైనది.

బి. ఏ (న్యూస్కీము) డిగ్రీ కోర్సు

మొదటి, రెండవ, మూడవ సంవత్సరాంతములలో నిర్వహించు పరీక్షలు:

(1) ఫిజిక్స్
(2) కెమిస్ట్రీ
(3) బాటనీ
(4) జువాలజి
(5) జాగ్రఫీ
(6) సైకాలజి
(7) స్టాటిస్టిక్స్
(8) అగ్రికల్చర్

బి.ఏ, బి.ఎస్‌సి (న్యూస్కీములో) డిగ్రీ కోర్సులోని యితర సబ్జెక్టులకు మరియు 1972—73 లో మొదటి సంవత్సరం డిగ్రీకోర్సులో జువాలజి సబ్జెక్టుకు అనుమతించబడిన అభ్యర్థులకు 1973 సెప్టెంబరు వరకు ట్రాన్సిట్రి ప్రొవిషన్ పుండుటలో 1976 మార్చి/ఏప్రిల్‌లో నిర్వహించే మొదటి, రెండవ,మూడవసంవత్సరం పరీక్షలు పాత పద్ధతిలోనే అగాన వెనుకటి సంవత్సరములో రూపొందించిన ప్రశ్న పత్రముల నమూనాలో వుండగలవు.

(వై. అర్జున్)
ఎం. గోపాలకృష్ణారెడ్డి
రిజిస్ట్రార్.
యూనివర్సిటి ఆఫీసు, వాల్తేరు
తేది 10.11.1975.

ఉత్పత్తిరంగంలో వివిధవర్గాల సామరస్యం : సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 17 : ఉత్పాదకశక్తి పెంచడానికి ఉత్పత్తి రంగంలో భాగస్వాములయిన మధ్య మరింత అవగాహన, సామరస్యం ఏర్పడుటకు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కోరారు

'అంగబలం ఉత్పాదకశక్తి, సౌభ్రాతృత్వ, అనే అంశంపై అయిదు రోజులపాటు జరిగే సదస్సుకు ఆయన చేడిక్కడ ప్రారంభోపన్యాసం చేస్తూ పై విధంగా చెప్పారు

అనారోగ్యకరంగా క్రమక్రమం నలకొన్న పారిశ్రామిక సంబంధాలు పోలిస్ చర్యగానూ, పరస్పర ఎగుకారం రంగం సంబంధాలు తావాలన్నారు.

కార్మికులు కొన్ని నిబంధనలను మాత్రమే చేయగలరని అర్థంచేసుకోవడం పారిశ్రామిక సంబంధాలను ప్రోత్సహించడం ప్రభుత్వ గుర్తించి కేంద్రమంత్రి చేర్కొన్నారు

సంఘర్షణ ద్వారా బేరసారాలు జరిపే విధానం పోయి, పరస్పర ప్రయోజనాలను అర్థంచేసుకుని సహకరించుకునే విధంగా పారిశ్రామిక సంబంధాలు రావాలని ఆయన అన్నారు అలాంటి పరిస్థితిలోనే మంచి మరి ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకుని పోగలమని చేర్కొన్నారు.

సంఘర్షణలను ఎదుర్కొనే యంత్రాంగం కొన్ని చిక్కులకు దారితీయవచ్చునని,కాని క్రింది స్థాయినుంచి సర్దుబాటులో కూడిన సంస్కృతి నిర్మాణం కావడం సముచితమని, అంటే ఏ విషయంలో తీసుకునే నిర్ణయాలలో ఉద్యోగులకు కూడా ప్రాతినిధ్యం ఇవ్వాలని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఈ కారణంలోనే ప్రభుత్వం 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో పై అంశాన్ని కూడా చేర్చనదని ఆయన అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం తన ప్రసంగంలో ఇంకా యిలా చెప్పారు:

''ఉత్పాదక విధానం విజయవంతంగా అమలు కావడానికి యజమానులు, ఉద్యోగుల వైఖరిలో మార్పు తప్పక రావాలి. ఆధిక లాభాల పొందే దృష్టితో కార్మికులబాగోగులను మేనేజిమెంట్లు భావిరు చేయనటువంటి [illegible] సోమాలు, అంతేకాదు. కార్మికులు కూడా [illegible] నమ్మకాలు [illegible] మాత్రాలు అన్ని వదులుకోవాలి

పరిశ్రమలో కార్మికుల, మేనేజిమెంట్ల మధ్య పరస్పరం సదవగాహన, గౌరవభావం నెలకొంటూ, ఎదురయ్యే సమస్యలను సుప్రావంతో పరిష్కరించుకునే నూతన వాతావరణం రావాలి ఈ వాతావరణం ఉత్పాదక శక్తి పెరగడానికి వీలు కలుగుతుంది

ఒంగోలు కోర్టు భవనములకు ఈ12నలంధ్రప్రదేశ్ గవర్నరు శంకుస్థాపన చేసినప్పటిదృశ్యం.

వీరవల్లి వద్ద ఎడ్లబండితో లారీ ఢీ

వీరవల్లి, నవంబరు 17 : హైదరాబాద్ నుండి తాడేపల్లిగూడెం వెళుతున్న లారీ వీరవల్లి ఎస్సారెస్సీ వద్ద ఎదురుగా వెళుతున్న ఎడ్ల బండిని ఢీకొన్న ఫలితంగా రెండు ఎడ్లు అక్కడికక్కడే మరణించాయి. బండి తోలుతున్న ఎం వెంకయ్య వయస్సు 60 తీవ్రంగా గాయాలు తగులగా పోలీసులు అతనిని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అతని పరిస్థితి అందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. అదే ఎడ్ల బండిలో వస్తున్న ఎ. వెంకటేశ్వరరావు వయస్సు 11 సం లు గా యుండగా విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు లారీ డ్రయివరును అరెస్టు చేశారు. వీరవల్లి సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. వి. రాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సమైక్యత, సామరస్యాలకు ప్రాధాన్యత: ప్రధాని ఉద్బోధ

హైదరాబాదు,నవంబరు 14 : శ్రీమతి సరోజినీనాయుడు తెలుగు ప్రజలలో శాంతి, సమైక్య సామరస్యాల కోసం జీవితాంతం కృషి చేశారని, ఈ అదిర్యారు అనుగుణ్యంగా హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం అభివృద్ధి చెందాలనిప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కోరారు

శ్రీమతి సరోజినీనాయుడు స్మారకార్థం 'గోల్డెన్ త్రెషోల్డ్' భవనాన్ని శ్రీమతి ఇందిరా గాంధి నేడు హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి అంకితమిచ్చిన సందర్భంగా మా హైదరాబాదు పై విధంగా చెప్పారు.

ఈ భవనానికి వెనుక వున్న 'గోపాల్ క్లినిక్' అనే భవనం కూడా యూనివర్శిటీకి అంకితం చేయబడింది.

గత ఏడాది నవంబరు 17వ తేదీన సరోజినీనాయుడు కుమార్తె మిస్‌పద్మజానాయుడు శ్రీమతి ఇందిరాగాంధి ప్రధాన కార్యదర్శిగా రాగా తమ భవనాన్ని హైదరాబాద్ యూనివర్సిటీకి నిరాళంగా ఇచ్చారు

నేటి సమావేశానికి సరోజినీనాయుడు సోదరుడైన శ్రీ హరీంద్రనాథ్ చట్టోపాధ్యాయ, వారి సన్నిహిత బంధువులు వచ్చారు

శ్రీమతి గాంధి తమ ప్రసంగంలో ఇంకా యిలా అన్నారు ;

''సరోజినీనాయుడు కుటుంబానికి, మా కుటుంబానికి మధ్య సన్నిహిత సంబంధాలు వుండేవి. నేను పుట్టక ముందు నుంచే మా రెండు కుటుంబాల మధ్య సన్నిహిత సంబంధాలువున్నవి.

నేను పుట్టిన వార్తనిని శ్రీమతి సరోజినీ నాయుడు ఒక పద్యం వ్రాశారు. తదాధిగా మా రెండు కుటుంబాలు కలుసుకొని ఏడాదికోసారి 'జన్మదిన వారోత్సవం' జరిగేది.

నవంబరు 14న మా నాన్నగారి పుట్టిన రోజు నవంబరు 17వ మిస్ పద్మజానాయుడు పుట్టినరోజు. నవంబరు 19న నా పుట్టిన రోజు. శ్రీమతి సరోజినీనాయుడు ఎక్కడ ఉన్నప్పటికీ ఈ జన్మదిన వారోత్సవంలో మాత్రం అలహాబాద్ వచ్చి ఆనందభవనంలో వుండేది.

మా నాన్నగారు ఈ భవనంలో వుండడానికి ఇక్కడకు వచ్చినప్పుడు నేను చిన్న దాన్ని. అయినా ఆ నాడు నేనెక్కడ వున్నప్పటి సంగతులు ఇంకా జ్ఞాపకం ఉన్నాయి

శ్రీమతి సరోజినీనాయుడు ఏదో ఒక ప్రాంతానికో కుటుంబానికో లేదా దేశానికో చెందిన వ్యక్తిగా భావించరాదు ఆమె ఎక్కడకువెళ్లినా, ఏ దేశం వెళ్లినా తనను కలుసుకున్న లక్షలాది ప్రజలలో మమత్తరమైన దివ్యతేజస్సును ప్రసరింపజేసేది. ఈ ఉదాత్త లక్షణం ఆమె కుటుంబ సభ్యులకు కూడా సంక్రమించింది. ముఖ్యంగా మిస్ పద్మజానాయుడు పేర్కొన్న దరిత్రత్రయ్ ప్రజల కష్ట సుఖాలను చక్కగా అర్థం చేసుకునేది ఆమె ఏ పనినైనా ఎంతో చాకచక్యంతో నెరవేర్చేది.

శ్రీమతి సరోజినీనాయుడు ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా పనిచేసినప్పుడు మిస్ పద్మజా నాయుడు ఇంటిని చక్కదిద్దేవారు.

ఉత్తరాదిలో మతద్వేషం బాగా రగులుకున్న సమయంలో ఉత్తరప్రదేశ్‌లో మత సామరస్యం కోసం శ్రీమతి సరోజినీనాయుడు మిస్ పద్మజానాయుడు ఎంతో కృషి చేశారు.

హైదరాబాద్‌లో ప్రధానికి అఖండస్వాగతం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 17 : ప్రధాన శ్రీమతి ఇందిరాగాంధి నేటి ఉదయం గం 10లకు ఢిల్లీనుంచి ప్రత్యేక విమానంలో వేగంపేట విమానాశ్రయంలో దిగినప్పుడు లక్షలు ఆ పూర్వమైన స్వాగతం యివ్వబడింది. ఆమెవెంట కుమారుడు శ్రీ సంజయ్ గాంధి, కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, ఆయన సతీమణి కూడా వచ్చారు.

గవర్నరు శ్రీ పోబులరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సతీసమేతంగా విమానం దగ్గరకు వెళ్లి ప్రధానికి ఎన్నోహారాలు ఎమర్పించారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఎధాన కార్యదర్శి శ్రీ భగవాన్‌దాస్, పోలీసుఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ రామచంద్రారెడ్డి, సైనికాధికారులను పరిచయం చేశారు.

తరువాత విమానాశ్రయంలో ప్రత్యేకంగా వేసిన షామియానాలో వున్న పెద్దలను ముఖ్యమంత్రి ప్రధానికి పరిచయం చేశారు వారిలో ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావు, సభాపతి శ్రీ రేబాల దశరథ రామిరెడ్డి, శాసనమండలి అధ్యక్షులు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ, మంత్రులు, మాజీ—మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, అధికార, అనధికార ప్రముఖులు వున్నారు. పరిచయం చేసిన ప్రతివారు ఆమెకు పుష్పహారాలు సమర్పించారు. ముఖ్యంగా మహిళలు చాలా మంది ఆమెకు అసంఖ్యాకంగా పుష్పహారాలు సమర్పించారు

విమానాశ్రయం వెలుపల కూడా వేలాది జనం విమానాశ్రయంలో ఆమెకు స్వాగత మిచ్చి జయజయధ్వానాలు చేశారు.

విమానాశ్రయం నుంచి శివరాంపల్లి వరకు దారి పొడవునా చేరిన జనం ఆమె కారు పోతున్నప్పుడు కరతాళధ్వనులు, జయజయధ్వానాలు చేశారు. ఉదయం నుంచే విమానాశ్రయం దగ్గరకు లారీలలో, కారులలో, కాలినడకను చాలామంది జనం ఆమె దర్శనానికి చేరారు

ఆమె ముకుళిత హస్తాలతో వారి స్వాగతాన్ని స్వీకరించారు.

హుస్సేన్‌సాగర్ కట్టపై ఇరవై నూత్రాల పడకానికి చిన్నగా ఇరవై స్వాగత తోరణ స్తంభాలను అమర్చారు. అనేక మంది పిల్లలు హుస్సేన్‌సాగర్ కట్టపై నిలిచి ఆమె దర్శనం చేసుకున్నారు.

ప్రధానికి స్వాగతం చెప్పడానికి వచ్చిన వారిలో రాష్ట్ర సి. పి. ఐ. నాయకులుకూడా వున్నారు.

దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటన అనంతరం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హైదరాబాదుకు రావడం ఇదే ప్రథమం. ఆమె ఎనిమిది గంటల సేపు ఇక్కడ వుంటారు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం చిహ్నంగా, ఆ బాడ్జీకట్టిన ఒక పావురాన్ని ప్రధాని ఎగురవేశారు.

విమానాశ్రయంనుంచి కారులో ప్రధాని నరసరావి 26 కిలో మీటర్ల దూరంలో శివరామంపల్లిలోని జాతీయ పోలీసు అకాడమీ ప్రారంభోత్సవకార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లారు.

జనాభా పెరుగుదల సమస్య ; డా. కరణ్ సింగ్ సూచన

న్యూఢిల్లీ,నవంబరు 17: భారతదేశజనాభా పెరుగుదలను ఆరికట్టటానికి తమకు సంతాననిరోధక టీకాలంటే ఏదో ఒక 'వైద్యసాధనం' వుండాలని కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ కరణ్ సింగ్ నేడు పేర్కొన్నారు

శాస్త్రజ్ఞులు ఇటువంటి "వైద్య సాధనాన్ని" లభ్యారు చేస్తేతప్ప జనాభా సమస్య పరిష్కారం అయ్యే మార్గం కనపడే అవకాశం కనిపించదని అన్నారు.

12 మంది ప్రముఖ శాస్త్రజ్ఞులకు భారతీయ వైద్య పరిశోధనా మండలి ప్రకటించిన అవార్డులను అంద జేసిన సందర్భంలో ఆయన పై విధంగా అన్నారు

మలేరియా, ఫైలేరియా కేసులు ఎక్కువ అయినవనీ, వీటి విషయమై శాస్త్రజ్ఞులు పరిశోధన చేయాలనీ ఆయన అన్నారు ఆరోగ్య శాఖ బడ్జెట్‌లో మూడింట రెండు వంతులు ప్రస్తుతం మలేరియా నిరోధక కృషికి ఖర్చు చేయబడుతున్నది అని డాక్టర్ కరణ్‌సింగ్ చెప్పారు.

ఐ. సి. ఎం ఆర్. కృషిని మంత్రి ప్రశంసించారు.

వైద్య పరిశోధనకు కొత్త విధానాన్నిరూపొందించినందుకు కొత్త మార్గాన్ని కనబరచినందుకో, ఐ సి ఎం. ఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సి. గోపాలన్‌నూ, ఆ సంస్థనూ,మంత్రి అభినందించారు.

ప్రతిభావంతులైన వైద్యశాస్త్ర పట్టభద్రులను ఎంపికచేసి వారిని వైద్య పరిశోధనా రంగంలో ప్రవేశ పెట్టటానికి ఉద్దేశించికొత్త పథకం ఐ సి. ఎం. ఆర్. చేస్తున్న గణనీయమైన కృషికి మచ్చుతునక అని, ఆయన అభివర్ణించారు.

1975 ఐ. సి. ఎం. ఆర్. అవార్డులు ఇవ్వబడిన 12 మంది సైంటిస్టులలో అయిదుగురు మహిళలు డాక్టర్ కె.ఎం పద్మినీ (వైరస్ పరిశోధనా సంస్థ) పూనా, డాక్టర్ సందినీ అనిల్‌శేట్ (టాటా మెమోరియల్ సెంటర్, బొంబాయి) డాక్టర్ ఎస్. పద్మావతి (మవులానా ఆజాద్ మెడికల్ కాలేజి, ఢిల్లీ), డాక్టర్ గవూరువిస్సా (పాప్లికాపోర సంస్థ, హైదరాబాద్) డాక్టర్ సుజాతా జి దస్తిదార్ (జాదవ్‌పూర్ యూనివర్సిటీ) డాక్టర్ ఏ. వెంకోబారావు (మధురై మెడికల్ కాలేజి)డాక్టర్ ధర్మేంద్ర, డాక్టర్ సి. ఆర్. ఆర్. ఎం రెడ్డి, ఆంధ్ర మెడికల్ కాలేజి, నిశాశట్టుం),డాక్టర్ కె. ఎస్. మాథుర్ (అగ్రా మెడికల్ కాలేజి రిసైర్డ్ ప్రొఫెసర్), డాక్టర్ కె.సీతారామ్ భట్ (పాప్లికా ఆపోర సంస్థ హైదరాబాద్, డాక్టర్ రమేష్‌కుమార్, వి. కె. చంద్ర (అఖిల భారత వైద్యశాస్త్రాల సంస్థ, న్యూఢిల్లీ), లూ బహుమతులను పొందిన వైద్య శాస్త్రజ్ఞులు.

పాలసీసాలకు ఆకుపచ్చ మూతలు

విజయవాడ, నవంబరు 17: విజయవాడ, గుంటూరు, గుడివాడ, తెనాలి, మంగళగిరి, మచిలీపట్నం, ఏలూరులోని పాలప్రాజెక్టు వారు పప్పులు నేసే పాలసీసాలకు 18 వ తేదీ ఉదయం నుంచి నీలం రంగు: పాలలు వున్న మూతల స్థానే ఆకుపచ్చ రంగుపాలల మూతలు పుటలాయని, వాడకందారులు దీనిని గమనించాలని పాలప్రాజెక్టు మేనేజరు శ్రీ ఎన్. ఎ. నరసింహులు ప్రకటించారు. పాల వాణ్యంలో గాని, రేటులో గాని మార్పు వుండదన్నారు.

అంగోలాలో సంకీర్ణ ప్రభుత్వం: మధ్యాఫ్రికా దేశాల కృషి

బ్రిజెవిల్, నవంబరు 17 . మధ్యాఫ్రికాలోని పెద్ద దేశాల విదేశాంగ మంత్రులు నిన్న ఒక్కడ సమావేశమై అంగోలా సంక్షోభం గురించి ఎంతసేపటలు ప్రారంభించారు.

ఈ సమావేశాన్ని గబన్ అధ్యక్షుడు బమర్ బాంగో, జైరే అధ్యక్షుడు మొబుటు సెసెసెకో కలసి ఏర్పాటు చేశారు.

అంగోలాలో మూడు ప్రధాన రాజకీయ పక్షాల మధ్య ఒప్పందం కుదర్చి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించడానికి వీరు ప్రయత్నిస్తున్నారు.

ఉగాండా అధ్యక్షుడు అమిన్ చేస్తున్న కృషిని వీరు అభినందించారు.

కామెరూన్, చాడ్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, కాంగో, జైరే, సావోటోమె, ప్రిన్సిపీ దీవులు, బురుండి, రువాండా, ఉగాండాల నిదే శాంగ మంత్రులు హాజరైనారు.

పోలీస్ సిబ్బంది తోడ్పాటు:ప్రధానివిజ్ఞప్తి

(1వ పేజీ తరువాయి)

విలువలను పరిరక్షించాలని ఆమె చెప్పారు.

అంతకు ముందు జాతీయ పోలీసు అకాడమీ డైరెక్టర్ శ్రీ ఎస్. ఎం. దియాలు ప్రధానమంత్రికి స్వాగతంచెబుతూ,అకాడమీని హైదరాబాదుకు తరలించాక, కట్టిన పొందిన తొలి బట్చు ముగింపు విన్యాసాలకు ప్రధాన మంత్రి హాజరు కావడం చరిత్రాత్మకమైన విషయమని అభివర్ణించారు. ఈ వాడు పోలీసుసిబ్బంది ప్రజా సేవకు పురస్కరించుకు అవుతున్నారని ఆయన ప్రతిజ్ఞ చేశారు. కొత్త అర్హతి కార్యక్రమంలో అమలు సవ్యక్తిగా, క్రమబద్ధంతో పోలీసు సిబ్బంది తమ కర్తవ్యాన్ని పాలిస్తుందని శ్రీ దియాలు వివరించారు.

పోలీసు శాఖలో 27 సంవత్సరాలుఅత్యుత్తమ సేవ చేసినందుకు రాష్ట్రపతి స్వర్ణ పతకాన్ని అకాడమీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ మదన్‌మోహన్ తివారీకి ప్రధానమంత్రి బహూకరించారు.

సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ విష్ణువామన్‌రావు మురాకర్, సబ్‌కానిస్టేబుల్ శ్రీ సయ్యద్ మహమ్మద్ మహమూద్, హెడ్‌కానిస్టేబుల్ శ్రీ కేశవ్‌మిశ్రా, శ్రీ రాజకుమార్, శ్రీ పి. ఎస్. గిల్, శ్రీ ఎల్. ఎం. దలాల్‌కు ప్రధాన మంత్రి పతకాలు బహూకరించారు.

ప్రదేశ్ అధికారులలో సర్వోత్తమ బహుమతిని శ్రీ రాయుమూర్తికు ప్రధాన మంత్రి అందజేశారు.

తరువాత అకాడమీ కొత్త భవనాలను ప్రధానమంత్రి లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. అకాడమీ భవన నిర్మాణాన్ని సంస్థేవ, కేంద్రమంత్రి అమ్మ చూచారు.

ఈ ఉత్సవాలకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు కేంద్ర మంత్రులు శ్రీ కొత్త రఘురామయ్య, కె. వి. రఘునాథ రెడ్డి, లాక్రిక మంత్రులు, దత్తాధికారులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు హాజరయ్యారు.

అర్హతలనుబట్టి ఉద్యోగాలు : యు.పి.ఎస్.సి. చే వివరాల సేకరణ

న్యూఢిల్లీ, నవంబరు 17 : అర్హులైన వారిని సముచితమైన ఉద్యోగాలలో నియమించుటకుగాను దేశంలోనూ, విదేశాలలోనూ ఉన్నశాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణుల వివరాలను సేకరించే పనిని యూనియన్‌పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రారంభించింది.

తొలుత ఈ వివరాలను ప్రభుత్వంలోనూ, పైవేటురంగంలోనూ పరిపాలన సంబంధిత పని చేయగల నీనియర్ గ్రేడ్ పదవులలో వున్న వ్యక్తుల అనుగుణ్యత, విశ్వవిద్యాలయాలలోనూ, పరిశోధన సంస్థలలోనూ తత్సమానమైన పదవులలో ఉన్నవారిని గూర్చి సేకరిస్తున్నారు.

ఈ పనిని ఎనుకు, పెట్రో—రసాయనాల మంత్రిత్వశాఖలోనూ మొదట్లో, కొన్ని మాసాల తర్వాత ప్రభుత్వ సంస్థలలోనూ ఇదివరకు ఇదివరకే చేపడతారు. అర్హులు సమర్పించిన విద్యార్హతలు పరిశీలించి ఇదివరకే ఉద్యోగాలలో వున్నవారు పదవులలో మరి మెరుగైన పదవులకు సంబంధించిన వివరాలు తరువాత సేకరిస్తారు.

'పాకల దొరలు' అరెస్టు

బొంబాయి, నవంబరు 17: విశాల బొంబాయి నగరంలో గవర్నమెంటు—మున్సిపాలిటీ భూములను అక్రమించిన ఆరుగురిని పోలీసులు మిసా కింద డిటెన్షన్‌లోకి తీసుకున్నారు. మరికి వాడంలోని నారు నిరిని "పాకల దొరలు"అని పిలుస్తారు. పాకలోని వారినుంచి రక్షణరుసుం వీరు వసూలుచేస్తూ నేరు సాంఘిక రవుడీలుగా వ్యవహరిస్తున్నారని పోలీసు వర్గాలు తెలియచేశాయి.

స్వేచ్ఛా సంచారానికి అజ్ఞాత నాగ నాయకులకు అనుమతి

షిల్లాంగ్, నవంబరు 17 : ఈ 11వతేదీ షిల్లాంగ్‌లో శాంతి ఒప్పందం మీద సంతకాలు చేసిన ఆరు అజ్ఞాత నాగ్బుందాల సభ్యులు నేడు చెడిమానుంచిబయలుదేరి నాగాలాండ్‌లోని వివిధ ప్రాంతాలకు వెళ్లి ఆ ఒప్పందం వల్ల కలిగే ప్రయోజనాలను తమ అనుయాయులకు వివరిస్తారని నిన్న ఇక్కడ తెలియ వచ్చింది.

ఇందునిమిత్తం ఎక్కడకంటే అక్కడకు వెళ్లేందుకు చెడిమానోని అజ్ఞాత నాగ ప్రతినిధులకు సంపూర్ణమైన స్వేచ్ఛ ఇస్తున్నట్టు నాగాలాండ్ ప్రభుత్వం మొన్న కొహిమాలో జరిగిన ప్రకటన చేసింది.

దారిద్ర్య నిర్మూలన కృషిలో తోడ్పాటు: ప్రధాని విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

పరిష్కరించుకుంటూ పోవాలంటే మనం చేయి చేయికలిపి అధికోత్పత్తికి కృషి చేయాలి.

''అయితే దురదృష్టవశాత్తు కొన్ని శక్తులు ఇదే తరుణమని, స్వప్రయోజనాల కొరకు ఈ గడ్డుస్థితిని వాడుకొనచూచాయి. ఆ ప్రయత్న ఫలితాలే కొంతకాలం దేశంలో సాగిన రాజ్యాంగ విరుద్ధమైన, అప్రజాస్వామికమైన అందోళనలు, ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ గొంతువిప్పుకొంటున్న ఈ శక్తులు గుజరాత్‌లో ప్రజాస్వామిక పద్ధతిలో ఎన్నికైన ప్రభుత్వాన్ని కూలదోయడం కోసం ఏమి చేశాయో మరువరాదు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రతినిధులను బెదిరిస్తూ, భీతావహులను చేస్తూ కొడుతూ వారిభద్రతగురించి పిల్లలను ఎత్తుకు పోవడానికి కూడా సాహసించినపుడు వారేమి చేశారు ? ప్రజాస్వామ్యం మంట కలిసి పోయినప్పుడు వా రెక్కడవున్నారు? భారతదేశంలో ప్రజాస్వామ్యం లేనేలేదని ప్రచారం సాగించిన విదేశీ శక్తులు ఏమి చేశాయిగనుక? ఈ దేశాలు ఎక్కడ ప్రజాస్వామ్యాన్ని సమర్థించాయా? లేక నియంతృత్వాన్ని, సైనికపాలనని నాంచిందాయా? ఈ దేశాలు కొన్ని దేశాల్లో ప్రజాస్వామికంగా ఎన్నికైన ప్రభుత్వాలను పదగమొందించడానికి కుట్రలన్నాయి. అది సాధించడానికి అంతర్యుద్ధం పుట్టి కొన్ని దేశాలు చిన్నాభిన్నమై నాశనాయుధాలు సరఫరా జరిగేలా చేశాయి. ఏమిటి మనదేశంలో ప్రజాస్వామ్యం కొడతుందన్నారు?"

''ఈ గడ్డు కాలంలోనే భారత ప్రజలు, కార్మికులు, రైతులు స్త్రీలు ముఖ్యంగా దారిద్ర్యంలోపున్న వారే కాంగ్రెస్ పార్టీ వెంట నిలిచారు. బంగాలీ నుంచి ఎన్నికయ్యి డులు వచ్చినా దేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించి సుస్థిరపరచగల రాజకీయ సమ్మేళనం కాంగ్రెస్ ఒక్కటేనే నమ్మకం వారిలోవుంది.

''ప్రభుత్వాన్ని భారత జాతిని బలపరచడానికి ప్రజా ప్రయత్నాలు చేశారు. దానికి ఆ అభిప్రాయంలో వచ్చే మార్పులు కావాలను, నిబద్ధమైన సమాజాన్ని నిర్మించి వారు ప్రోత్సహించేలా పోయారు.

''ప్రజాస్వామ్యం ఎంతో అవసరం. అయితే ప్రజలు అనుగుణ్యంగా లేనిదైన అది మనగలదు ప్రజాస్వామ్యం అంటే కొంతమంది గళమెత్తి బిగ్గరగా మాట్లాడడం, అధిక సంఖ్యాకులు మద్దతు పలికాడడంగానేకాదు. ఆందోళనలలేపి, ఉద్దేశపూర్వకంగానే వారు దేశంలో క్రమశిక్షణా రాహిత్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఇది దేనికి తోడ్పడిందీ! కర్మాగారాల్లో పని స్తంభించింది. ఉద్యోగులు విశ్రాంతికి అలవడ్డారు. విద్యార్థులకు చదువు పైన శ్రద్ధలోపించింది. ఎవరికి వారే పెద్ద, ఎవరిదేనం వారిదే. ఏ వర్గ ప్రయోజనం ఆ వర్గమే చూచుకోవాలిఅనే భావం పెరిగి, సమిష్టి శ్రేయస్సు మరుగున పడిపోయింది.

'ఈ దశలో మేము మళ్ళీ దేశంలో క్రమశిక్షణను, సంఘటితశక్తిని పురుద్ధరించాలి కాలం తర్వాత మళ్ళీ దేశం వివిధ రంగాల్లో పురోగమన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

''నిజమే. మేము కొన్ని, ప్రజలకు అంతగా రుచించని చర్యలు తీసుకున్నాము. దారిద్ర్య నిర్మూలనకై సాగించే దీర్ఘకాలిక పోరాటంలో కొన్ని కొన్ని చర్యలు తప్పవు. అర్థిక వనరులు పెంచుకోవాలి. ధరలు అదుపులో పెట్టాలి. ఉత్పత్తి పెంచాలి. పంచించినదాన్ని సమానంగా ప్రజ

ఇంటికప్పు కూలి ముగ్గురి మృతి

టుంకూర్, నవంబర్ 17 : ఇళ్ళపరు సమారు పరిశీలించటానికి ఓరంగోలు కొం హాల్లి గ్రామంలో మొన్న ఒక ఇంటికప్పుకూలి ముగ్గురువ్యక్తులు—ఒకస్త్రీ,ఇద్దరుపిల్లలు— మరణించారనీ, మరో ముగ్గురు గాయపడ్డా రని నేడు ఇళ్ళపరు-పోలీసులకు సమాచారం అం దింది.

ప్రతి జిల్లా కేంద్రంలోను బాలభవన్ ఏర్పాటు

పిలారు, నవంబరు 17: హైదరాబాదులో గల ఒనవార్ బాలభవన్ వంటి భవనాలు ప్రతి జిల్లా కేంద్రంలోనూ ఏర్పరుచేస్తామని విద్యా సంస్కృతి నాగ సాహిత్యాలు శ్రీ మండలి వెంకటకృష్ణారావు 14వతేదీ ఉదయం యిచ్చిన పత్రికా గ్రౌండ్స్‌లో బాలల దినోత్సవ సభలో ప్రసం గించారు.

ఇందులోగా పిల్లల పనితనాలు బాలలకు పనికి వచ్చేవాన్ని మంత్రి స్వీకరించారు. ప్రతిభావంతులైన ఇద్దరు బాలలకు గౌరవం... ప్రత్యేకంగా పిల్లల్లో రాష్ట్ర ప్రభుత్వం త్వరలో బాలల ఒకటిగాని నెలకొల్పుతున్నదని మంత్రి చెప్పారు. నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంగా రాష్ట్రంలో 200 బాల్వాడీలు (పిల్లల గోదావరి జిల్లాలో 15) ప్రారంభించబడ్డాయన్నారు. జిల్లా కలెక్టరు శ్రీ టి. కె. రెడ్డి సందేశ సమర్పణ చేశారు.

ఆనంతరం పాఠాలు 10 వేల మంది బాలురు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ వరకు గింపుగా వెళ్ళారు. కొత్తూరు పిల్లలోలాంటి, శనివారపుపేట జూనియర్ సర్టిఫికేట్ పాఠ శాల బాలురచే ధ్యానక్రీడ నృత్యం, కోయ నృత్యం వగైరా అంశాలు అలంకృత వాహ నాలపై ప్రదర్శిస్తూ పాల్గొన్నారు.

—:o:—

గూడూరు సమితిలో 500 పట్టాలు ప్రదానం

నెల్లూరు, నవంబరు 17: పేదవర్గ ప్రజాళికులకు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు సేకరని, ఈ ప్రణాళికల ద్వారా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడం జరిగిందని ఆర్థికమంత్రి శ్రీ పిడతలరంగా రెడ్డి గూడూరు సమితిలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితి ప్రకటించి అన్ని రంగాలలో అభి వృద్ధికి 20 సూత్రాల కార్యక్రమం ప్రక టించినదని పేర్కొన్నారు.

హరిజన గిరిజనులకు 500 పట్టాలు మంత్రి పంచిపెట్టారు.

శ్రీ పి. ఆర్. గోపాలరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు.

నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ సి.అర్జున రావు అధ్యక్షత వహించారు. సమితిసభ్యులు మంత్రి శ్రీ రంగారెడ్డి ఆవిష్కరించారు. పి. ఆర్. గోపాలరెడ్డి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. వేమూరెడ్డి రామచంద్రారెడ్డి చిత్రపటాన్ని మాజీ మంత్రి శ్రీ పంజీవ రెడ్డి, ఇ. కుమారస్వామిరెడ్డి చిత్రపటాన్ని శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. బి. డి. ఒ. శ్రీ కె. సుందర్‌సింగ్ వందన సమర్పణ చేశారు. (స్వ.వి)

— — o:o — —

కుప్పం, నవంబరు 17 : కుప్పం పట్టణ ములో తహశీలు అధ్యక్షతనున జరిగిన సమా వేశములో ఇప్పి ధర 0.05, భోజనం రు. 0.10 లు, కాఫీ రు 0.05 మాంసం రు. 11.00 నుండి రు. 7.00కు తగ్గించి విక్రయించుటకు నిర్ణయించి అమలుపరచు చున్నారు.

సిరియా ఉప ప్రధాని శ్రీ అబ్దుల్ హలీంఖద్దం ఈనెల 13వ తేదీన ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని సందర్శించినప్పటి చిత్రం.

పేదరికం నిర్మూలనకు ప్రభుత్వం కృతనిశ్చయం

విజయనగరం సభలో శ్రీ లక్ష్మణదాస్ ప్రకటన

విజయనగరం, నవంబరు 17 : పేదరికాన్ని నిర్మూలించి, అన్ని రంగాలలో అభ్యర్థిని సాధిం చుటకు ప్రభుత్వం కృత నిశ్చయమైందని ఇక్కడ ప్రధాని 20 సూత్రాలఅర్థిక కార్యక్రమానికి మద్దతు తెల్పేందుకు, పుర పాలక సంఘం జిల్లా కాంగ్రెసు కమిటీ సం యుక్త ఆధ్వర్యంలో ఏర్పాటయిన బ్రహ్మాండ మైన జహిరంగసభలో మాట్లాడుచూ రాష్ట్ర పంచాయితీరాజ్య శాఖామంత్రి శ్రీవిల్. లక్ష్మణదాస్, పేర్కొన్నారు. అధికారులూ, అనధికారులూ, తమకుతామే చొరవపైన, వారి చిత్తశుద్ధిపైనా అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి, పంచాయితీరాజ్య వ్యవస్థ విజయం ఆధారపడి వుం టాయని, అన్నారు.

జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ సాగిసీ రాజు రాజు అధ్యక్షత వహించారు. గ్రామాలను అభి వృద్ధి చేయటం ఆవశ్యకతను చెప్పుతూ, శ్రీ లక్ష్మణదాసు, స్వచ్ఛంద సేవా సంస్థలు ఒక గ్రామాన్ని అభివృద్ధి చేసే నిమిత్తం ఎంపిక చేయాలని సూచించారు.

మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ బి. పెద కాపు, డి. సి. సి. అధ్యక్షులు శ్రీ పి. వి. కృష్ణ మూర్తిరాజు నివేదికలను చదివారు.

మంత్రి చేసిన సూచనను తక్షణమే ఆమో దిస్తూ లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ టి. గోపాలరావు ప్రధాన మంత్రి పుట్టినరోజు పండుగైన నవంబరు 19వ తేదీన జొన్న గుడి హరిజన ప్రాంతాన్ని అభ్యర్థికై చేపట్ట గలమని ప్రకటన చేశారు. ప్రధాన మంత్రి నమోదు నిధికిగాను విద్యార్థులూ, మున్సిపల్ ఉద్యోగులూ కలసి, రు 4065 లకు ఒక చెక్కును మంత్రికి అందజేశారు.

ఇలహరి వర్గాల వారికి 530 ఇండ్లస్థలాల పట్టాలను భూముల పట్టాలను మంత్రి పంపిణీ చేశారు.

గొర్రెల, పాడిపశువుల పెంపకానికిగాను, రు 5.41 లక్షల మేరకు అప్పు మొత్తాలను కూడా మంత్రి పంపిణీ చేశారు. శ్రీ ఏ.అప్పు దొర, ఎం. ఎల్. ఏ. శ్రీ పి. ఎల్. ఎస్. రాజు, ఎం. ఎల్. ఎ., శ్రీయుతులు శ్యామలరావు, కె. ఏ. స్వామి ప్రభృతులు మాట్లాడారు. కలె క్టరు శ్రీ కె. జయభారతరెడ్డి కూడా వేదికపై ఆసీనులయినారు.

ఆంతకు ముందు ఉదయం పురప్రధాన వీధులగుండా సామూహిక పూరేగింపు జరిగింది.

జొన్నగుంటి, కాటవీధి, హరిజన వాడలలో ఎం.ఆర్. స్త్రీల కళాశాల జాతీయ సేవా విభా గంవారు, రోటరీక్లబ్, ఎన్. సి. సి. కేడెట్స్, ప్రేమ సమాజం కలసి ఆధ్వర్యం వహిస్తున్న మూడు ముగిసివాడల నెరుగుగ పథకాలకు శ్రీ లక్ష్మణదాస్ ప్రారంభం చేశారు.

గుమ్మటిలోగులు ఆశ్రయు కేంద్రానికి మంత్రి ప్రారంభోత్సవంచేసి, అందులో వుండే వారికి వస్త్రాలను పంచిపెట్టారు. (స్వ. వి)

—:o:—

ప్రత్యేక గిరిజన రెవిన్యు డివిజన్ ఏర్పాటు యోచన

విశాఖపట్నం, నవంబరు 17: సమగ్ర గిరిజన అభివృద్ధి పథకం క్రింద వైజాగ్ ఏజెన్సీ యిరిగేషన్, వ్యవసాయం, పశుసంవర్ధక కార్య క్రమాలకు రు. 30 లక్షలు మంజూరయిం దని జిల్లా కలెక్టరు శ్రీ కె. జయభారత రెడ్డి చెప్పారు.

ఏజెన్సీ ప్రాంతాలలో నీటివనరులు మెరుగు పరచడానికి భూగర్భ జలసంపద పరిశీలనా కార్యక్రమం చేబూనారన్నారు.

గిరిజన ప్రాంతంలో ప్రధాన కార్యాలయ ములో ప్రత్యేక గిరిజన రెవిన్యూ డివిజను ఏర్పాటు చేసే విషయం రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు.

—:o:—

సిమ్లా, నవంబరు 17: హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం 20 మంది ఆఫీసర్లను అందులో 10 మంది గెజిటెడ్ ఆఫీసర్లను విధిగారిటైర్ చేసేటట్లు అధికార ప్రకటన జరిగింది.

పరుచూరు గ్రామ పంచాయితి టెండరు నోటీసు

చీరాల తాలూకా పరుచూరు గ్రామపంచా యితికి ఈక్రింద కనపరచిన వస్తువులుపన్లు చేయుటకు మరియు ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు సీలుచేసిన టెండర్లు ఈ క్రింది సంతకము చేయబడిన వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని తేది 28.11.75 సాయంత్రము 3 గంటలకు పరుచూరు పంచాయితీ కార్యాలయములో తీసి కొనబడును. అదేరోజుసాయంత్రము 3.30 గంటలకు హాజరయిన టెండరుదారుల సమ క్షమున తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనివేళలుకాలమందు తెలిసికొనవచ్చును.

వ.నెం	పని పేరు.	డిపాజిట్
1.	1975—76వ సంవత్సరము ఎకు పచాకుతీసి కావలసిన స్పేషలరీ సామానులు సప్లయి చేయుట.	రు. 50
2.	—డిటో— లైటింగు సామానులుసప్లయిచేయుట.	50
3.	—డిటో— పబ్లిక్ హెల్త్ సామానులు సప్లయి చేయుట.	50
4.	టీనియల్ మరియు వాల్గవ తరగతి పిల్లలకి యూనిఫారం ఇచ్చుటకు అవుసరమగు జిన్నీ కంపెనీ కాకిగుడ్డ, తలపాగాలు, టోపీలు వగైరా సప్లయిచేయుట మరియు కుట్టు కూలిరేట్లు.	25
5.	హానిటుల్ మరియు వాల్గవ తరగతి పిల్లలకి సైజువారి బాలోర్స్ సప్లయి చేయుట.	5
6.	పాదాలకి కొలిసిన 1'—0 నుండి 1'—6" వరకు మరియు 1'—6" జడూనిపాటలు సరి సప్లయి చేయుట.(నమస్తు వంటి అప్రయోజనకరమైన పనులు మానండి) టెండర్లు రిసీవ్ అయును.	150
7.	చేపులూరి పాటిబండలు 2'—0పొడవు 2'—0వెడల్పు గల పలకలు 0—6" మం దము గలవి సప్లయిచేయుట	50
8.	పర్చూరు దేవపల్లి పోవు రోడ్డులో మన్ను వాగుకు శర్ర వంతెన నిర్మాణం చేయుట. ఎస్టిమేటు—రు. 2000	100

(సం) యం. యల్. (సపాదు.

11—11—75. కార్యనిర్వహణాధికారి, గ్రామ పంచాయితి, పరుచూరు.

చింతలదేవి దగ్గర ఉప్పుటేరుపై వంతెన

కావలి, నవంబరు 17: పైనరు ఇరి గేషన్ శాఖామంత్రి శ్రీ ఆసం వెంకటరెడ్డి వింజమూరు సమితి పంచాయితీ రజతోత్స వముల సందర్భంగా చింతలదేవి ప్రభుత్వ పశువుల ఫారం సమీపాన ఉప్పుటేరుపై నిర్మించినవంతెనకు ప్రారంభోత్సవంజరిపారు. 550 అడుగుల పొడవు గల యీ కాజువే నిర్మాణానికి రు. లక్షాసలబై వేలఖర్చయింది. మంత్రి చింతలదేవి గ్రామ హరిజనులకు యిండ్ల స్థలములు పట్టాలనుకూడా పంచి పెట్టారు.

కృష్ణారెడ్డి పాలెంలో జరిగిన సభలో ప్రసంగిస్తూ మంత్రి ఇలహిన వర్గాలకు పట్టాలిచ్చిన బంజరు భూములను గ్రామ స్తులు కొనవద్దని హితవు చెప్పారు. గ్రామ హరిజన, గిరిజన కాలనీలో నూతన పాఠశాలకు ప్రారంభోత్సవం కూడా జరిపారు. కాలనీ వాస్తవ్యులకు 55 మేలుజాతి కోళ్లను మంత్రి పంపిణీ చేశారు. చిన్న ఒన్నలూరు, తెల్లపాడు గ్రామాలకు చెందిన 180మంది హరిజన, గిరిజనులకు 680 మొకరాల బంజరు భూమి పట్టాలను కూడా మంత్రి పంపి పెట్టారు.

సభకు కావలి సభ్యులు శ్రీ గొట్టిపాటి వెంకటనారాయణ అధ్యక్షత వహించారు. పెనుకుదిగ పంచాయితీ అధ్యక్షులు పట్ట పరు శ్రీ తుమాటి వెంకటరావు ప్రభుత్వ ఇరువై అంశాల అర్థిక కార్యక్రమాన్ని వివరిం చారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సి. ఎస్. వెంకటసుబ్బారెడ్డి ప్రభుత్వం పాఠశాల భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. కృష్ణారెడ్డి పాలెం గ్రామ స్తులు గ్రామంలోని రోడ్డు నిర్మించమని, పాఠశాల భవన నిర్మాణానికి నిధులు కేటా యించమని కోరారు. శ్రీ రావుల అంకిరెడ్డి తీపారు పరద బాధితుల సహాయార్థం రు. 58 విరాళమిచ్చారు.

హాజీపంతి శ్రీ ఆసం సంజీవరెడ్డి, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆసం భక్త వత్సలరెడ్డి, ఉదయగిరి శాసనసభ్యుడు శ్రీ సి. వెంకటరామయ్య,నెంజవ మారు,ఉదయగిరి సమితి అధ్యక్షులు శ్రీయుత ఎస్. వెంకట నారాయణ, టి. వెంకటసుబ్బారెడ్డి తదితర అధికారులు, అధికారులు మంత్రి వెంట ఉన్నారు.

సదవకాశము

కృష్ణాజిల్లా రైతులకు ప్రస్తుత ధాన్యపంటలసాగుకు 4కోట్ల రూపా యలు గ్రామీణ సహకార పరపతిసంఘములద్వారా అప్పులయివ్వబడుతున్నవి. నులువైన షరతులు :— ఈ సదవకాశమును వినియోగించుకొనుటకు త్వరపడండి.

కృష్ణాజిల్లా కో-ఆపరేటివు సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్.
మచిలీపట్నము
విజయవాడ కో-ఆపరేటివు సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్
విజయవాడ

నల్లధనం పున్నవారూ! చీకటి బజారు వ్యాపారులూ.! దొంగ రవాణా దారులూ !!!

ఖబడ్దార్ ! మీ ఆటలు కట్టించి ప్రభుత్వానికి మిమ్ము అప్పజెప్పేందుకు "విప్లవ వనిత" వస్తోంది.

డి. వెంకటరంగారెడ్డి సమర్పించు కిరణ్ పిక్చర్సు
విజయలలిత నటించిన

విప్లవ వనిత (తెలుగు)

దర్శకత్వం: చక్రవర్తి ★ సంగీతం: యం. రంగారావు

వివరములకు:
కిరణ్ మూవీస్, 6వ కాసు, గాంధీనగరం, బెంగుళూరు-9 లేక
కిరణ్ పిక్చర్స్, నెం, 44, 2వ క్రాస్ ఈస్ట్, సి. ఐ. టి. నగర్,
మద్రాసు-35

పటిష్టమైనవి
మన్నికైనవి
నమ్మకమైనవి

వాతావరణంలో సైనా సవ్వ లోడ్లపై కూడా పరుగుల నాణ్యత తట్టుకొనగలిగేటట్లు శ్రేష్ఠమైన రబ్బరులో టైర్లు, ట్యూబులు తయారవుతున్నవి. అందువల్ల H. R. I. టైర్లు, ట్యూబులకు ఇండియాలోనే కాక విదేశాలలో కూడా మన్నికమైన పేరు వుంది.

HRI హర్యానా రబ్బర్ ఇండస్ట్రీస్ ప్రై. లిమిటెడ్
జి. టి. రోడ్, బహాల్‌ఘర్, సోనేపట్ (హర్యానా)

బ్రాంచీలు:
1) 24/43. బిర్లానా రోడ్, కాన్పూరు.
2) 2396, తిలక్ వీధి, ఇంపీరియల్ సినిమా పెనుక, న్యూ ఢిల్లీ.

HRI. INT. 575

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.





రైతుబిడ్డ శ్రమచెయ్యకపోతే రక్తమోడ్చి పండించకపోతే దేశానికి కరువొస్తుంది మనజాతికే ముప్పొస్తుంది
అంటూ దేశసంపదకు కారణ భూతుడయిన రైతాంగాన్ని కాపాడే ప్రభోదాత్మక చిత్రం!



21-11-75 తేదీ నుండి విజయవాడ .. విజయ టాకీస్‌లో

ఈ పొదుపైన విశ్వ-శ్రేణి ట్రాన్సిస్టర్ మీకు ప్రతి సంవత్సరం రు. 25 వాపసు ఇస్తుంది



ఇది ఎలాగో మీ ఫిలిప్స్ విక్రేతవద్ద నేడే తెలుసుకోండి
ఫిలిటినా
10 సంవత్సరాలలో మీదవుతుంది
—ఉచితంగా
ఫిలిప్స్
ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్
CMPR-347-102 TE

* మోడరన్ రేడియో & ఎలక్ట్రికల్స్, 12-10-36 కాన్వెంటువీధి, విజయవాడ-1
* విజయ & కో., ఏలూరురోడ్, విజయవాడ
* సీతారామా రేడియో స్టోర్సు, కంటోన్‌మెంట్‌రోడ్, మునిసిపల్ పార్క్ ఎదురుగా, మచిలీపట్నం
* సీతారామా రేడియోస్టోర్స్, బస్‌స్టాండ్‌దగ్గర,పుయ్యూరు.

కొండముతొలచుపురుగు మీ పరిపైరును నాశనంచేస్తున్నదా?
శక్తివంతముగా దీనిని నిర్మూలించుటకు

డిమెక్రాన్ 100
స్ప్రే చేయండి. ఎకరా మందు ఖర్చు ఇతర మందులకన్నా తక్కువగును.



డిమెక్రాన్ 100 మొక్కలలోనికి గ్రహింపబడిన తర్వాత వర్షము వల్లమందు కొట్టుకొని పోవుట జరుగదు.

పచ్చదనల్లి, హిప్పా, త్రిప్స్ మొదలగు కీటకములను కూడా డిమెక్రాన్ 100 నిర్మూలిస్తుంది.

ఇవిగాక ఆకుమడచు పచ్చపుటగు కూడా అశ్రద్ధే డిమెక్రాన్ 100ను సువాన్ 100 ఇసి లో కలిపి జల్లండి. నిర్ణీత పరిమాణములతో వాడితే డిమెక్రాన్ 100 చేపలకు హానిచేయదు.

మీ పంటకు అగ్గితెగులు, ఆకు మచ్చలతెగులు కూడా అశ్రద్ధే ద్రవరూపములోగల శిలింధ్ర సంహారిణి కుమాన్ యల్ డిమెక్రాన్ 100తో కలిపి జల్లి ఈ తెగుళ్ళను నివారించండి.

సిబా-గాయగీ ఆఫ్ ఇండియా లిమిటెడ్
అగ్రో కెమికల్స్ డివిజన్,
198, జె టాటా రోడ్, బొంబాయి 400-020

RADEUS/CG.4/75

డిస్ట్రిబ్యూటర్లు
★ క్రిష కెమికల్ ఏజన్సీస్, 33-12-41, దంగేటి నారాయణస్వామి వీధి, ఊర్వశి థియేటర్ సమీపం, రాజమండ్రి.
★ శ్రీ రాజేశ్వరి ట్రేడర్స్, 27-23-238, గోపాలరెడ్డి రోడ్, విజయవాడ.
★ శ్రీ రాజేశ్వరి ట్రేడర్స్, రెస్ట్ హౌస్ వీధి, భీమవరం.
★ జయా కెమికల్స్, 24-11-63, పట్నం బజార్, గుంటూరు.
★ రేఖా కార్పొరేషన్, జర్నలిస్ బిల్డింగ్, నిజాం కాలేజి ఎదుట, ఫతే మైదాన్, హైదరాబాద్ 500001.
★ టి. జి. లక్ష్మయ్య సెట్టి సేల్స్ డివిజన్, సి. బి. నెం. 28, ఆదోని, కర్నూలు జిల్లా.